APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ టూర్!

- కుటుంబంతో మూడు రోజులు ఢిల్లీ పర్యటన
- జైపూర్‌లో బంధువుల పెళ్లి వేడుకలకు హాజరు
- అనంతరం ఢిల్లీలో ఏఐసీసీ నేతలతో సమావేశం

2లో

విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 11-12-2024 | సంపుటి : 15 | సంచిక : 153 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

జర జాగ్రత్త!

- ఉమ్మడి నిజామాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు
- ఉమ్మడి జిల్లాలో హస్తం పార్టీ తన ఉనికినే కోల్పోయిన నేపథ్యం
- పార్టీని బలోపేతం దిశలో ఆ పార్టీ ఇతర పార్టీల నుంచి వలసలు
- కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి జంకేలా చేసేందుకేనా?
- బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక, పార్టీబలం ఐదుకు?
- బీఆర్ఎస్ పార్టీ కోవర్టు ప్లాన్
- మహేశ్ కుమార్ ఇప్పటికే దృష్టికి
- బీఆర్ఎస్, బీజేపీల వ్యూహాత్మక అడుగులు

చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారాన్ని దూరమై,పార్టీకి సరైన ఆదరణ కూడా లేక ఉమ్మడి జిల్లాలో హస్తం పార్టీ ఒక దశలో తన ఉనికినే కోల్పోయింది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్లూ దూకుడును తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ ఆగమాగం ప్రజల్లో ఎక్కడ కనిపించనంతగా వెనకబడిపోయిందనే అభిప్రాయాలు అప్పట్లో సర్వత్రా వ్యక్తమయ్యాయి. ఇదే సమయంలో మరో పక్క బీజేపీ తన బలాన్ని కొంచెం కొంచెంగా పెంచుకుంది. ప్రజల్లో ఆదరణను పెంచుకో సాగింది. అప్పటి వరకు ప్రజలు అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచే కొంచెం కొంచెంగా తిరిగి పెరిగింది. బీఆర్ఎస్, బీజేపీకి ధీటుగా నిలబడి అసెంబ్లీ ఎన్నికల్లో తలపడింది. ఎన్నికల్లో తన సత్తా చాటుకుని నిలబడింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 9 అసెంబ్లీ సీట్లలో నాలుగు గెల్చుకుని సత్తా చాటింది. నిజామాబాద్ రూరల్, బోధన్, జుక్కల్, ఎల్లారెడ్డి స్థానాలను కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో వేసుకుంది. కామారెడ్డి, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్ స్థానాలను అనూహ్యంగా బీజేపీ గెలుచుకుని సీట్ల వేటలో బీఆర్ఎస్ ను వెనక్కి నెట్టి తన సత్తాను నిరూపించుకుంది. బాల్కొండ, బాన్సువాడ స్థానాలను మాత్రమే బీఆర్ఎస్ గెలుచుకుంది. ఈ ఫలితాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు రావడంతో కాంగ్రెస్ రాజకీయ



మిగతా 2వ పేజీలో...

సీఎం రేవంత్‌రెడ్డికి బిగ్‌షాక్!

- ఏడాదికే కోలుకోలేని దెబ్బ
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు డేంజర్ బెల్స్
- అమలు కాని హామీలు ఇచ్చి ముంచారని ఉద్యోగుల ఆరోపణ
- ఉద్యోగులకు ఇచ్చిన హామీల సంగతి ఏంటి?
- ఆశా కార్యకర్తలకు జీతాలు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టో
- ఈ నెల 10 నుంచి సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మె ప్రకటన

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ సభలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు క్రమంగా అమలు చేస్తున్నామని గొప్పగా చెబుతోంది. అయితే తమకిచ్చిన హామీలు నెరవేర్చలేదంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులు డేంజర్ బెల్స్ మోగిస్తున్నారు. తెలంగాణ సర్కారుకు వ్యతిరేకంగా రోడ్డెక్కారు. అమలు కాని హామీలు ఇచ్చి తమను నట్టేటా ముంచారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆశా కార్యకర్తలు, సమగ్రశిక్ష ఉద్యోగులు పోరుబాట పట్టారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏంటి?

తెలంగాణఅసెంబ్లీఎన్నికలసమయం లో భారీగా కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చింది. అందులో కొన్నింటిని అమలు చేస్తుండగా చాలా వరకు నెరవేరాల్సి ఉంది. సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ఆశా కార్యకర్తల కు జీతాలు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టో లో ఉంచింది. అయితే ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీ అమలు కు కార్యరూపం దాల్చలేదు. దీంతో సమగ్రశిక్ష ఉద్యోగులు ఈ నెల 10 నుంచి సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు. సమగ్రశిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగితే కేజీబీవీలు,అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, భవిత సెంటర్లలో బోధన నిలిచే ప్రమాదం ఉంది. అలాగే జీతాలు పెంచలేదని ఆశా కార్యకర్తలు నిరసనకు దిగారు.తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె ఆపేదిలేదని స్పష్టం చేశారు. తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన

మిగతా 2వ పేజీలో...

అధైర్యపడొద్దు.. అండగా నేనున్నా!

- ఆశావర్కర్లకు మాజీ మంత్రి కేటీఆర్ భరోసా
- వారిపై పోలీసుల తీరు పట్ల ఆగ్రహం
- మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చుకెళ్తారా?
- ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్
- పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లకు పరామర్శ

2లో

రాష్ట్ర ఏర్పాటులో నాది క్రియాశీల పాత్ర

- మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి వ్యాఖ్యలు
- 2010 జనవరి 5న అఖిలపక్ష భేటీలో ఉన్నా
- ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై నివేదిక ఇచ్చా

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో తనది క్రియాశీలక పాత్ర అని తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ డిసెంబరు 9వ తేదీకి తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.

2లో

హాస్టల్లో కలుషిత ఆహారం

2లో

- 30మంది విద్యార్థినులకు అస్వస్థత
- తాండూరు పట్టణ పరిధిలో ఘటన
- వసతి గృహాల్లో వరుస ఫుడ్ పాయిజన్ సంఘటనలు
- సాయిపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్లో ఫుడ్ పాయిజన్

కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా?

- బీజేపీ ఎంపీ డీకే అరుణ
- తెలంగాణ తల్లికి ఇదేం ఖర్మ అంటూ వ్యాఖ్యానం
- కీర్తి కిరీటంతో కళకళలాడే తెలంగాణ తల్లిని బోసిగా నిలబెట్టారు

2లో

మీడియాపై దాడులు సమాజానికి చేటు!

నటుడు, నిర్మాత మోహన్ బాబు మీడియాపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. వృత్తి ధర్మంలో భాగంగా కవరేజ్ కు వెళ్లిన మీడియా ఛానళ్ల ప్రతినిధులపై భౌతికదాడికి దిగిన మోహన్ బాబుపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి. ఒక రాజకీయ నాయకుడిగా, నటుడిగా అనుభవం ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరికాదు. ఇలాంటి సంఘటనలు సమాజానికి చేటు చేస్తాయి. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలి. మీడియా గౌరవం పెంచేలా ప్రభుత్వాలు వ్యవహరించాలి.

- ఎడిటర్, నీలగిరివార్త.

అధైర్యపడొద్దు.. అండగా నేనున్నా!

- ఆశావర్కర్లకు మాజీ మంత్రి కేటీఆర్ భరోసా
- వారిపై పోలీసుల తీరు పట్ల కేటీఆర్ ఆగ్రహం
- మహిళలు అని కూడా చూడకుండా ఈడ్చుకెళ్తారా?
- ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్
- పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లను పరామర్శ

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : ఆశావర్కర్ల పట్ల తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లిన ఆయన సోమవారం పోలీసుల దాడిలో గాయపడిన ఆశావర్కర్లను పరామర్శించారు. అనంతరం ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసిన ఆశావర్కర్లపై పోలీసులు దౌర్జన్యం చేశారని అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆశావర్కర్లపట్ల సోమవారం ఒక దుశ్శాసన పర్వమే కొనసాగిందని మండిపడ్డారు. కనీసం మహిళలు అని కూడా చూడకుండా పోలీసులు ఈడ్చుకొని వెళ్తారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో ఆశా వర్కర్ల వేతనాలను రూ.18 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఇప్పుడు ఏడాది పూర్తయినా ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో వారు కోఠిలోని కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపితే దౌర్జన్యం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కారు చేసిన దుశ్శాసన పర్వాన్ని తెలంగాణ ఆడబిడ్డలు మరిచిపోరని అన్నారు. 'మీరందరూ ధైర్యంగా ఉండండి. మీ అందరికీ అండగా నేనున్నా అని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర ప్రజలకు ఆశా వర్కర్‌లు సేవలందించారని, వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ దమన కాండను చూసిన ప్రతి ఒక్కరి గుండె కదిలిపోయిందని అన్నారు. ఆశా వర్కర్‌ల తరపున అసెంబ్లీ తాము పోరాడుతామని చెప్పారు.

సీఎం రేవంత్ ఫ్యామిలీ టూర్!

- కుటుంబంతో మూడు రోజులు ఢిల్లీ పర్యటన
- జైపూర్‌లో బంధువుల పెళ్లి వేడుకలకు హాజరు
- అనంతరం ఢిల్లీలో ఏఐసీసీ నేతలతో సమావేశం
- కేంద్ర మంత్రులనూ కలవనున్న ముఖ్యమంత్రి
- పీసీసీ కార్యవర్గ విస్తరణపై పార్టీ పెద్దలతో చర్చ

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు ఢిల్లీ కి వెళ్లనున్నారు. కుటుంబ సభ్యులతోకలిసి ఈరోజుసాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి రాజస్థాన్ లోని జైపూర్ వెళ్లి అక్కడే మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో మూడు రోజుల పాటు సీఎం ఫ్యామిలితో జైపూర్‌లో జరిగే బంధువుల పెళ్లి వేడుకలకు హాజర-య్యేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అక్కడ కార్యక్రమం ముగిసిన అనంతరం వెంటనే ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర మంత్రులు ఢిల్లీలో అందుబాటులో ఉన్నారు. దీంతో ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్మెంట్ తీసుకున్నట్లు సమాచారం అందుతుంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వివిధ శాఖల కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో పీసీసీ కార్యవర్గం విస్త-రణపై కాంగ్రెస్ పెద్దలతో చర్చించనున్నట్టు సమాచారం అందుతుంది.

మీడియాకు ప్రతి వాడూ నీతులు చెప్పేవాడే!

మీడియా వాళ్లకు ప్రతి వాడూ నీతులు చెప్పేవాడే. టీఆర్పీ రేటింగ్ ల కోసం మీడియానే మోహన్ బాబు ఇంట్లో గొడవ పెట్టిందా?. సెలబ్రిటీల ఇంట్లో గొడవలు జరిగి పోలీస్ కేసుల వరకూ వస్తే మీడియా కవర్ చేయదా? తండ్రీకొడుకులు కొట్టుకున్నారా? భార్యాభర్తా విడిపోయారా అనేది కాదు సమస్య. మీడియా వరకూ వచ్చే సరికి అది ఒక సంఘటన. సెలబ్రిటీల ఇళ్లలోకి మీరెవరు వెళ్లడానికి అని కొందరు ప్రశ్నిస్తున్నారు. సెలబ్రిటీల ఇళ్లలోకి బౌన్సర్ల పేరుతో వందల మంది రౌడీలు వెళుతుంటే అది వార్త కాదా? రౌడీలు వెళుతుంటే ప్రశ్నించడం చేతకాని వారు మీడియాను తప్పుపడుతున్నారు. ఏ మీడియా చూసినా మోహన్ బాబు విషయమే కవర్ చేస్తున్నదని మరి కొందరు చికాకుపడుతున్నారు. మరి ఎందుకు చూస్తున్నారు? వార్తాపత్రికల్లో అవే వార్తలు రాస్తుంటే ఎందుకు చదువుతున్నారు? సోషల్ మీడియా యుగంలో ఏదైనా వార్తే. వార్తకు 5 డబ్బులు 1 హెచ్ ఉండాలనే నియమం ఎప్పుడో పోయింది. దయచేసి మీడియాను చులకనగా చూడవద్దు. మీడియాపై దాడి చేసిన మోహన్ బాబుకు ఎంత ఫ్రస్ట్రేషన్ ఉందో రాత్రనక పగలనక వార్త కవర్ చేసేందుకు అక్కడే పడిగాపులు కాస్తున్న ఆ మీడియా పర్సన్ కూ అంతే ఫ్రస్ట్రేషన్ ఉంటుంది. ఎందుకు పడిగాపులు పడుతున్నారు అని అడగవద్దు. వీక్షకులు, పా-ఠకులు ఆసక్తిచూపిస్తున్నారు కాబట్టి అనే సమాధానం చెప్పాల్సి వస్తుంది. మోహన్ బాబు ఇంట్లోకి ఎందుకు వెళ్లారు? అలా వెళ్లవచ్చా అని మరికొందరు మేధావులు అడుగుతున్నారు. ఈ ప్రశ్న ఆ ఇంట్లోని వాళ్లను అడగండి బౌన్సర్లను ఎందుకు తెచ్చారు అని. పోలీసుల్ని అడగండి

కంప్లయింట్ వచ్చిన తర్వాత ఏం చర్యలు తీసుకున్నారు అని. అంతే కాదు%%% ఒక ఇంటికి అంత మంది రౌడీలు వస్తుంటే పోలీసులు రోడ్డు బయటే ఎందుకు ఆపలేకపోయారు అని అడగండి. అంతే కానీ మీడియా పై దాడి చేయడం, మైకులు విరగ్గొట్టడం హీరోయిజంగా భావించవద్దు. మీడియాను తప్పు పట్టడం కరెక్టు కాదు. సెలబ్రిటీలు అయితే ఇంట్లో సమస్య వస్తే గుట్టుగా పరిష్కరించుకోమనండి. వీధికెక్కి కొట్టుకుంటూ మీడియా కవర్ చేస్తుంటే బాధపడటం వేస్టు. సెలబ్రిటీల ఇళ్లలో శుభకార్యాలు జరుగుతుంటే కవర్ చేయడమే కాదు%%%. ఇలా తండ్రీ కొడుకు కొట్టుకుంటే కూడా కవర్ చేస్తారు అది అంతే. సెలబ్రిటీ భార్యాభర్తా విడిపోతే కూడా వార్తే. అది కవర్ చేస్తారు అంతే. పెళ్లి ఒక్కటే కవర్ చేయండి%%% విడిపోతే వార్త రాయద్దు అంటే కుదరదు. కలిసి ఉన్నప్పుడు చాలా చక్కని కుటుంబం అని రాయండి కొట్టుకుంటే మాత్రం రాయవద్దు అంటే కూడా కుదరదు.

- సత్యమూర్తి పులిపాక

కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా?

బీజేపీ ఎంపీ డీకే అరుణ

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : మార్పుతెస్తామని చెప్పి, తెలంగాణ తల్లి ని కూడా మార్చేశారని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి ఇదేం ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. కీర్తి కిరీటంతో కళకళలాడే తెలంగాణ తల్లిని బోసిగా నిలబెట్టారనిచెప్పారు అలాగేతెలంగాణసంస్కృతి కి చిహ్నమైన బతుకమ్మను తొలగించారని, ఎర్రని చీరతో దైవత్వం ఉట్టిపడే తెలంగాణ తల్లికి పచ్చ చీర చుట్టారని తెలిపారు. అంతేగాక ఆఖరికి భంగిమను కూడా హస్తం గుర్తుకు చిహ్నంగా మార్చుకున్నారని చెబుతూ మార్పు తెస్తామని మోసగించారని, తెలంగాణ తల్లినే మర్చేశారని డీకే అరుణ మండిపడ్డారు.

సింగరేణికి గర్వకారణం జయరాజ్ ? : బలరామ్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ : కవి, పాటల రచయిత, జానపద గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రకృతి ప్రేమికుడు, జయరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం అని సింగరేణి సమస్త సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా మంగళవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగి, కవి జయ రాజ్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రకు గుర్తింపుగా తామ్ర పత్రం, నగదు పురస్కారంతో సన్మానించబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన సింగరేణీయులందరికీ గర్వకారణమని ఎన్.బలరామ్ అన్నారు. కవిగా ప్రజా చైతన్య ఉద్యమాల్లో ఆయన ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా అవని పేరుతో పర్యావరణ పరిరక్షణకు, అక్షరాస్యత పెంపునకు తన రచనల ద్వారా

ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయ రాజ్ కు స్థానం లభించడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, డైరెక్టర్ (పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు, సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జర జాగ్రత్త!

మొదటిపేజీ తరువాయి..

పార్టీ ప్రభుత్వ పగ్గాలు చేపట్టింది. రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ఎమ్మెల్యేపోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ బలం ఐదుకు పెరిగింది. బీఆర్ఎస్ బలం ఒకటి కి పడిపోయింది. అప్పటినుంచి బీఆర్ఎస్‌లోని వివిధ హోదాల్లో, పదవుల్లో ఉన్న నాయ కులు కాంగ్రెస్‌లో చేరారు ఇప్పటికీ చేరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకునే దిశలో ఆ పార్టీ ఇతర పార్టీల నుంచి వలసలను ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే చాలా మంది గులాబీ పార్టీ ని వీడి హస్తం పార్టీలో చేరారు. ఇంకా చేరేందుకు క్యూ కట్టి రెడీగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ప్రజాపాలన విజయోత్సవాలను కూడా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించేందుకు సిద్ధమైంది. ఈ అవకాశాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా తనకు అనుకూలం గా మలుచుకోవాలని చూస్తోంది. తన వాళ్లను కోవర్టులుగా కాంగ్రెస్ పార్టీలోకి వ్యూహాత్మకంగా చేర్పించి, ఆ పార్టీలో అంతర్గత కుమ్ములాటకు బీజం వేయాలనే ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం బీఆర్ఎస్ కు, ఆ పార్టీ నాయకులకు వీర విధేయులుగా ఉన్న కొందరిని ఇప్పటికేబీఆర్ఎస్ జిల్లా నాయకత్వం రాష్ట్రనాయకత్వంతో మాట్లాడి ఎవరెవరిని కారులో తీసుకెళ్లి హస్తం గూటిలోకి వదలాలనే ఆలోచనలకు పదును పెడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. బీఆర్ఎస్ చేస్తున్న ఈ మాస్టర్ ప్లాన్ ను కాంగ్రెస్ పార్టీకే కాదు. బీఆర్ఎస్ లోని ఇతర నాయకులకు కూడా తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం నుంచి రాజకీయంగా దూకుడు పెంచిన ఎమ్మెల్సీ కవితే ఈ కోవర్టు ఆపరేషన్ కు పథక రచన చేసిందనేఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ కోవర్టు ఆపరేషన్ ను అత్యంత రహస్యంగా మొదలు పెట్టినప్పటికీ అత్యుత్సాహంగా ఒకరిద్దరు బీఆర్ఎస్ ప్లాన్ ను బహిర్గతం చేసినట్లు పార్టీలో ప్రచారం జరుగుతున్నప్పటికీ దీన్ని ఎవరూ ధృవీకరించడం లేదు.

కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి జంకేలా చేసేందుకేనా?

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుమున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గాలం వేస్తున్న విషయం విదితమే. దీంతో ఎక్కడ తమ పార్టీని వీడి నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ లోకి చేరతారోనని బీఆర్ఎస్, బీజేపీలు భయపడుతున్నాయి. కోవర్టుల వ్యూహాన్ని బీఆర్?ఎస్ పార్టీ ఉద్దేశపూర్వకంగానే లీకు చేసి కాంగ్రెస్ పార్టీ ఆలోచించుకునేలా చేస్తోందని, పార్టీని కొంత భయానికి గురిచేసే ప్రయత్నం చేస్తోందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇలా చేస్తే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ నేతలను చేర్చుకునేందుకు ఆలోచిస్తుందని, అంతే కాకుండా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ పార్టీ అనుమానించేలా చేసేందుకే బీఆర్ఎస్ ఇలా చేస్తోందనే టాక్ వినిపిస్తోంది.

బీఆర్ఎస్, బీజేపీల వ్యూహాత్మక అడుగులు

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దూకుడుకు కళ్లెం వేయడానికి బీఆర్ఎస్, బీజేపీ లు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నాయి. ఇప్పటి నుంచే ఆ పార్టీలు రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ చీఫ్ బొమ్మ మహేష్ గౌడ్ తన సొంత జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ఇందుకోసం ఎప్పటి నుంచో పథకాలు, అస్త్రాలను సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లాలో పార్టీలోని అంతర్గత కుమ్ములాటలకు చెక్ పెడుతూ నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య సయోధ్య కుదుర్చుతున్నారు. అభిప్రాయ భేదాలు ఉన్న నాయకులతో పార్టీకి నష్టం కలిగే అవకాశాలుండటంతో వారిని హైదరాబాద్ కు పిలిపించుకుని వారితో మాట్లాడుతున్నారు. అవసరమనుకుంటే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్వ-యంగా జిల్లాకువచ్చి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్నారు. పార్టీలో పొరపొచ్చాలను లేకుండా చూసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ కోవర్టు ప్లాన్ ఇప్పటికే మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఈ విషయంలో ఆయన అడుగులెలా ఉంటాయో? వేచి చూడాల్సి ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

రాష్ట్ర ఏర్పాటులో నాది క్రియాశీల పాత్ర

మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి వ్యాఖ్యలు

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంలో తనది క్రియాశీలక పాత్రఅని తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై మంగళవారం ఆయన పాత్రికేయుల తో మాట్లాడుతూ డిసెంబరు 9వ తేదీకి తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని, 2009, డిసెంబరు 9వ తేదీనే అప్పటి కేంద్ర మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన చేశారని గుర్తు చేశారు. 2010 జనవరి 5న చిదంబరం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినప్పుడు తెలంగాణ నుంచి కాంగ్రెస్ ప్రతినిధిగా తాను ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను తెలుపుతూ వందల పేజీల నివేదికలను అందజేశానన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం శ్రీకృష్ణ కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని తెలుపుతూ వినతి పత్రాలు సమర్పించానన్నారు. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేస్తున్నామని 2013 జూలై 30న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రకటన చేసిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల త-రువాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఆవిష్కరించుకుంటున్నందున ఇక నుంచి అన్ని జిల్లా కార్యాలయాల్లో ఏటా డిసెంబరు 9న తెలంగాణ చరిత్రను గుర్తు చేస్తూ అధికారికంగా వేడుకలను నిర్వహిస్తామని ఉత్తమ్ చెప్పారు.

హాస్టల్లో కలుషిత ఆహారం

- 30మంది విద్యార్థినులకు అస్వస్థత
- తాండూరు పట్టణ పరిధిలో ఘటన

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు సంచలనం సృష్టిస్తున్న నేపథ్యం. ఇటీవలే నారాయణపేట జిల్లా పరిధిలోని మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విషాఎ-ారం తిని తీవ్ర అస్వస్థతకు గురైన విషయం విదితమే! ఐతే ఆ ఘటన మరువక ముందే తాజాగా,వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలోని సాయిపూర్ ట్రైబల్ వెల-ఫేర్ గర్ల్స్ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ఘటన చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన

సమాచారం మేరకు హాస్టల్‌లో వండిన ఆహారం తిని 30మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గమనించిన హాస్టల్ సిబ్బంది హుటాహుటిన విద్యార్థినులను తాండూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లుగా తెలుస్తోంది.

సీఎం రేవంత్‌రెడ్డికి బిగ్‌షాక్!

మొదటిపేజీ తరువాయి..

హామీలను నెరవేర్చాలంటే భారీగా నిధులు కావాలి. ఇంకా అమలు చేయాల్సిన పథకాలు చాలా ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో హామీలు అమలు సాధ్యమేనా అని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో హామీలకు భారీగా నిధులు కావాల్సి ఉంది. హామీల అమలు సాధ్యమయ్యేనా అనే సందేహాలు తలెత్తుతున్నాయి.

కేకే5 గనిపై సమీక్ష సమావేశం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ : మందమర్రి ఏరియాలోని కే.కే-5 గని పై మంగళవారం ఉదయం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్ కమిటీ చైర్మన్'గా, కమిటీ సభ్యులు విజయ్ ప్రసాద్ (ఎస్.ఓ.టు జి.ఎం), వై వెంకటరమణ (డి.జీ.ఎం ఈ అండ్ ఎం), ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ డీ.జీ.ఎం (ఎఫ్ అండ్ ఏ), రాజన్న (డీ.జీ.ఎం ఐ.ఈ.డి) ఎం.డి ఆసిఫ్ (డి.వై.పి.ఎం), గని ఉద్యోగులు పాల్గొన్నారు. కంపెనీ యొక్క ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల లో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు ఫైనాన్సు విషయాల పై చర్చించారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కంపెనీ మును ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరడానికి తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్యాలను చేరుకోవడం సులువు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ, సలేంద్ర సత్యనారాయణ, కమిటీ సభ్యులు విజయ్ ప్రసాద్ (ఎస్.ఓ.టు జి.ఎం), వై వెంకట రమణ (డిజీఎం ఈఎం), ఆర్‌విఎస్‌ఆర్‌కే ప్రసాద్ డీ.జీ.ఎం (ఎఫ్ఏ), రాజన్న (డీ.జీ.ఎం, ఐ.ఈ.డి) ఎం.డి ఆసిఫ్ (డి.వై.పి.ఎం), కేకే-5 గని అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, రమేష్ సేఫ్టీ ఆఫీసర్, కార్తీక్ సంక్షేమ అధికారి, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణలో మరో తొమ్మిదేళ్లు ప్రజాపాలనే!

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి - నీలగిరివార్త : తెలంగాణరాష్ట్రంలో మరోతొమ్మిదేళ్ల పాటు కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజాపాలన కొనసాగి తీరుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లోభాగంగా బడంగ్‌పేట్ లోని గ్రీన్‌రిచ్ ఎవెన్యూ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సోనియా జన్మదినోత్సవాన్ని అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారితే కాంగ్రెస్ ప్రభు త్వం అప్పులను అధిగమిస్తూ దశలవారీగా ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, నరహరిగౌడ్, రమేశ్‌గౌడ్, మనోహర్, శ్యాంసుందర్‌రెడ్డి, కొండా శ్రావణ్ కుమార్, రమాకాంత్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. మల్లాపూర్‌లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా టీపీసీసీ కార్యదర్శి వై.అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ చౌరస్తాల్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కేఎల్ ఆర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ నిజమైనప్రజాపాలన అందిస్తున్నదని గత పాలకుల అవినీతి కారణంగా రాష్ట్రం అప్పులపాలయిందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి, అచ్చన శ్రీనివాస్, కృష్ణ, పుట్టగల్ల జగన్, జంగయ్య, సత్యనారాయణ, ఆంజనేయులు,శ్రీధర్, మహ్మద్‌బామ్ యూసుఫ్ పటేల్ పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor(vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor(vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 11-12-2024

03

గోవిందమ్మకు న్యాయం తొందరగా చేయండి

ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కలిసి వినతి సమర్పించిన బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్

కల్లుకుంట నీలగిరి వార్త (10 డిసెంబర్)

ఈ సందర్భంగా అమరేష్ మాట్లాడుతూ క్రూరమైన హింసకు లోనై చస్తూ బతుకుతున్న కల్లుకుంట గోవిందమ్మకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం రావాల్సిన రిలీఫ్ ఇంతవరకు ఆమెకు రాకపోవడం తగదన్నారు, ఆమె సమాజంలో తనలాంటి ఎ స్త్రీకు అటువంటి క్రూరమైన హింస జరగకూడదని మనోధైర్యంతో బ్రతుకుతుందన్నారు, కానీ ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పనిచేస్తుందో, లేదో మాకు అర్థం కావడం లేదు అన్నారు. 2023 జూన్ నెల నుండి నేటి వరకు మానిటరింగ్ రిలీఫ్ అమౌంట్ బాధితులకు రాకపోవడం అట్రాసిటీ చట్టాన్ని నీరు కార్చడమే అన్నారు, గోవిందమ్మ కోరుకున్నట్లుగా ఆమేకు ప్రభుత్వ ఉద్యోగం,ఐదు ఎకరాల సాగుభూమి, ఎమ్మిగనూరులో ఐదు సెంట్లు ప్రభుత్వ స్థలం మిగతా ఆర్థిక వెసులుబాటు ఎందుకు కల్పించలేదని సబ్ కలెక్టర్ ను అడిగారు, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ తొందర్లోనే ఆమె సమస్యను తీరుస్తామని ఛార్జ్ షీట్ అమౌంట్ తక్షణమే వేపిస్తామని అదేవిధంగా ఆమేకు పొదుపు సంఘంతో మాట్లాడి ఆర్థిక సపోర్ట్ కల్పిస్తామని చెప్పారు, ఉద్యోగం, ప్రభుత్వ స్థలం ఇటువంటి నిర్ణయం నా పై అధికారులు తీసుకుంటారని పై అధికారుల నుండి మాకు డైరెక్షన్ వస్తే తక్షణమే చేస్తామని తెలిపారు. బాధితురాలు గోవిందమ్మ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టిడిపి మైనార్టీ నాయకులు మాబు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 10.

పెద్ద దోర్నాలమండలం కార్యకర్తలందరికీ తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్. మాబు మంగళవారం అన్నారు. పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీలోని అయిన ముక్కల గ్రామంలో సభ్యత నమోదు కార్యక్రమంలో మాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను పలువురికి సభ్యత్వం కార్డులను అందజేశారు.ప్రతి ఒక్కరూటిడిపి సభ్యత్వం తీసుకోవాలనిఅన్నారు. యాక్సిడెంట్లు జరుగుతే ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు వస్తుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలోమౌలాలి, పఠాన్ ఖాన్, రఫీ, మౌలాలి, మాది జెడ్పిటిసి జంగిలి. పిచ్చయ్య, తుమ్మల, చెంచయ్య, బోళ్ల. బాలకృష్ణారెడ్డి, తంగరాల. చెన్నారెడ్డి.టిడిపి కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు జగన్‌కి వెల్లువెత్తుతున్న అభినందనలు

నీలగిరి వార్త నిజాంబాద్:

నిజాంబాద్ లోని సుప్రసిద్ధ బాపూజీ వచనాలయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన కోవూరి జగన్ (మాజీ నీలకంఠేశ్వర ఆలయ చైర్మన్) కు నిజాంబాద్ లోని పలువురు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోవూరు జగన్ మాట్లాడుతూ తన పైన ఉంచిన బాధ్యతను నూటికి నూరు శాతం అంకితభావంతో పనిచేస్తానని తెలియజేయడం జరిగింది.

ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి

గట్టుపల్ , నీలగిరివార్తా ప్రతినిధి, డిసెంబర్ 10:

పండుగ సాయన్న సేవలు మరువలేనివని ముదిరాజ్ యూత్ నాయకులు కట్ట స్వామి, కట్టనాగరాజు అన్నారు. మంగళవారం పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా గట్టుపల్ మండలంలోని తేరటుపల్లి లో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం కాలంలో దొరల భూస్వాముల పెత్తందారుల ఆగడాలను ఎదురించిన ఉద్యమ నేత సాయన్న అని వారి పోరాటాలను గుర్తు చేసి కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ నేతలు పలువురు పాల్గొన్నారు.

యడవల్లి, గంటవానపల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులుఎ ఏ.ఓ.జవహర్ లాల్ నాయక్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 10.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, యడవల్లి, గంటవాని పల్లిగ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యం లో మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవ సాయ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామా లలో రైతులు వేసిన మిరప, జొన్న, బత్తాయి పంటలను పరి శీలించారు. బత్తాయిలో తెగుళ్ల నివారణ చర్యలు రైతులకు తెలియజేయడం జరిగింది. మరియు ప్రకృతి వ్యవసాయం విభాగానికి సంబంధించినటువంటి సార్వత్రిక సూత్రాలను అమలుపరిచే విధంగా సుస్థిర వ్యవసాయం వాటి యొక్క లక్షణాలను గురించి రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసా య విధానాల ద్వారా అధిక దిగుబడులు, ఆరోగ్యమైన వాతా వరణాన్ని కూడా సంతరించుకోవడం జరుగుతుందని రైతులకు వివరంగా తెలియచెప్పారు. ద్రావ జీవామృతం యొక్క గొప్ప ఫలితాలను కూడా రైతులకువివరించి చెప్పడం జరిగిందన్నారు. య డవల్లి రైతు సేవ కేంద్రం నందు రైతులకు సమావేశ నిర్వహించి కషాయాల నిర్వహణ వల్ల భూమి సారవంతంగా తయారై అధిక దిగుబడును ఇస్తుందని రైతులకు వివరించారు. రైతులు.క్రాప్ ఇన్సూరెన్స్ ఈనెల 15 తేదీ ఆఖరు కావున తప్పనిసరిగా రైతులందరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు. జొన్న పంటకు అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం ఈ రెండు కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో వి.ఈ. ఓ. చైతన్య, వి.ఏ. ఏ. సంధ్య భాయ్, య డవల్లి యూనిట్ ఇంచార్జ్ దర్శనం. ఆనందరావు. క్యాడర్ అల్లూరి. శ్రీనివాసులు, దర్శనం. మాణిక్యం,దర్శనం. సువర్ణ, కవిత (రవి), తప్పెట్ల రమణ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటుతూన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 10.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి పెద్దదోర్నాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసిస్తూ, క్రీడారంగముపై ఆసక్తితో క్రీడల్లో నిలుస్తున్నారు. జిల్లాస్థాయి లో క్రీడల్లో రాణించి. రాష్ట్రస్థాయిలో పాల్గొని సత్తా చాటుతు న్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో రాణించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రతిరోజు వ్యాయామ ఉపాధ్యాయులు పి. రామా నాయక్,హెచ్. రామ నాయక్ ల పర్యవేక్షణలో యోగ, కబాడీ, వాలీబాల్, బాల్ బ్యాట్మెంటన్, టే న్ని కాయిట్ తది తర క్రీడ పోటీల్లో పాల్గొనిసత్తా చాటుతున్నారు.మరియు చదువుకుంటనే,చదువుల్లో బాగా రాణిస్తూ, క్రీడలపై సత్తా చాటుతున్న విద్యార్థి విద్యార్థినీలు రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న ఉద్దేశ్యముతో ఉన్నారు. దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న భూమ ని నాగరాజు మాట్లాడుతూనేను బాగా చదువుకొని ప్రభుత్వ ఉ ద్యోగం సాధించాల నేనా లక్ష్యము అన్నారు.2024లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఈవెంట్లో భాగంగా ఆర్సీ ఠి విభాగంలో పాల్గొన్న జాతీయస్థాయిలో రా ణించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడమేనా లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిక్కిలి. వీరాం జనేయులు మాట్లా డుతూ చదువుకుంటూ యోగ పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి లో రానిస్తానుఅన్నారు.2024వ సంవత్సరములో విశాఖపట్నం జిల్లా భీమిలిలో జరిగిన రాష్ట్రస్థాయి యోగ పోటీలలో పాల్గొని, పతకం అందుకున్న అన్నారు. నేను రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో పాల్గొని పథకం అందుకోవడానికి ఉపాధ్యాయుల సహ కారముచాలా ఉంది అన్నారు. అదే పాఠశాలలో చదువుతున్న ఉ డతల. మౌర్య చంద్ర సిద్ధార్థ 9వ తరగతి చదువుకుంటూ ఉ న్నది. మౌర్య చంద్ర సిద్ధార్థ మాట్లాడుతూ క్రీడలు అంటే నాకు ఎంతో ఇష్టము అన్నారు. హై జంపులో పాల్గొనడం నాకు చాలా ఇష్టం అన్నారు. శ్రీకాకుళంస్కూల్ లో గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని పథకం సాధించానన్నారు. క్రీడల్లో పాల్గొని, క్రీడా కోటలో ఉద్యోగాన్ని సాధించుకోవడమే నా లక్ష్యం అని వివరించారు. పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత

పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముప్వ. విజయలక్ష్మి, మాట్లాడుతూ రోప్ జంప్, స్కిప్పింగ్,అంటే నాకు చాలా ఇష్టము అన్నారు.సంద్యాల జిల్లాలో రాష్ట్రస్థాయి రోప్ జంప్, స్కిప్పింగ్, మరియు తెనాలిలో జరిగిన జాతీయ స్థాయి రోప్ జంప్, షిప్పింగ్, పోటీల్లో పాల్గొని స్వర్ణ పథకం సాధించాను అన్నారు. అమ్మ నాన్నల ప్రోత్సాహంతో ఈ పోటీల్లో గెలుపొంది పతకం సాధించానన్నారు.

ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చూపించిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

సేవతోపాటు మొక్కలు నాటే సంస్కృతి

కొనసాగింపు

మొక్కని నాటిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సేవలను

కొనియాడిన పట్టణ ప్రజలు

పుట్టుకతో ఇరువురికి కళ్ళు లేవు

తల్లి వికలాంగురాలు

అగమ్య గోచరంలో జీవితాలు స్పందించిన

హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

ఉండడానికి గుడిసె కూడా లేని దుస్థితి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ జంగళకాలనీ కి చెందిన బిక్షపతి, శ్రీశైలమ్మ అన్నచెల్లెలు ఇద్దరికీ పుట్టుకతోనే కళ్ళుకనిపించవు. తండ్రి లేడు. తల్లి వికలాంగురాలు. పెన్షన్ డబ్బులతోనే జీవనం సాగిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేదు. కాలిస్థలంలో గుడిసె వేసుకొని జీవిస్తున్నారు. కొద్దీ సంవత్సరాలుగా శ్రీశైలమ్మ ఫిట్స్ ప్రాబ్లమ్ తో బాధ పడుతున్నారు. ట్రీట్మెంట్ కి డబ్బుల లేక ఇబ్బంది పడుతున్నారు. హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ని గత 3నెలల క్రితం సంప్రదించారు. మనం వారి ట్రీట్మెంట్ కి 15000/- రూపాయలు ఇస్తూ వారిని హాస్పిటల్ కి తీసుకెళ్లే బాధ్యత వారి బంధువుకి అప్పగించి రావడం జరిగింది. అనంతరం వారిచేత మొక్క నాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్వేష్,నరేష్, రిషి, శ్రీను, మణిదీప్, అజయ్, అంజి, సుమన్, శివ, పాల్గొన్నారు.

సిఎం కప్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి అర్బన్ మండల స్థాయి సీఎం కప్ పోటీలను నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునిపల్లి మైదానంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ పోటీలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పల్లెల నుంచి క్రీడాకారులను ప్రోత్సహించి వివిధ రంగాలలో నైపుణ్యాలను సాధించుట కొరకు' చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసా నికి ఆరోగ్యానికి దోహదపడతాయని వారు విద్యార్థులకు సూ చించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని విద్యా ర్థులకు సూచించారు.స్నేహభావంతో క్రీడలను విజయ వంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ హీరాలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభులింగం, లక్ష్మణ్,ఉ పాధ్యాయులు జంగం శ్రీశైలం,నవీన్ కుమార్, అశోక్,సునీల్,రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జొమాటో నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు డిసెంబర్ 12 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జొమాటో లో సుమారు 50 డెలివరీ భాగస్వామి పోస్టులు ఉన్నాయని వీటికి 18o వయస్సు గల అందరు అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి తప్పని సరి స్మార్ట్ ఫోన్ అవసరం అని ,విద్యా అర్హత అవసరం లేదని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు హైదరాబాద్ నందు ఉన్నాయి అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

4982 పోలింగ్ కేంద్రాలను గుర్తింపు : అదనపు కలెక్టర్ సుధీర్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల అంశంపై మంగళవారం జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 585 గ్రామ పంచాయతీలలోని 4982 వార్డులకు గాను, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొత్తం 4982 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీటిలో 200 లోపల ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 4129 ఉన్నాయని, 201-400 మధ్య ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 796 ఉన్నాయని, 401నుండి 650 పైన ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 57ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. తదుపరి డిసెంబర్ 12వ తేదీన ఎంపీ డి ఓల ఆధ్వర్యంలో మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో , జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి రూపం మార్చడం పై నిరసన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ తల్లి రూపం మార్చడం పై సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గండూరి క్రపాకర్ ఆధ్వర్యంలో ఎంజి రోడ్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాకాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో మరియు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత పదేళ్ల పాటు ప్రజలచే తల్లిగా పూజలు అందుకున్న తెలంగాణ తల్లి రూపం మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చిందని అన్నారు. ఎక్కడైనా తల్లి రూపం మారుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ను లేకుండా నూతన విగ్రహం రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భిక్షం, శోభ, శారద, నాగమ్మ, స్వాతి, వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్, గోపగాని పాపయ్య, తండు కృష్ణ, పోతు సాగర్, లతీఫ్, పొన్నాల ముత్తా రెడ్డి, కుక్కడపు రాములు, అనిల్, జ్యోతుల రూపేష్, మేకలప్రశాంత్, ఉల్లి రామాచారి, సిద్దిరాల భూపతి కుమార్, సందీప్, కోసల శ్రీనివాస్, పెప్సి శివన్న, కళ్యాణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు...

గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, రూట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్లతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికారాబాద్ రీజినల్ పరిధిలో 19, తాండూర్ రీజినల్ లో %శ్రీ%1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10381 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ మండలంలో 14 పరీక్ష కేంద్రాలు, పూడూరు మండలం 1, పరిగి మండలం 4 పరీక్ష కేంద్రాల్లో అదేవిధంగా తాండూర్ మండలంలో 11 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్లు,శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లనుచే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా (30) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (10381) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకుడిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు,సమావేశం లో అదనపు ఎస్పీ టి వి. హనుమంత రావు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్ లు నరేంద్ర కుమార్, అరవింద్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ హాలీ, తహసీల్దర్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత పోరాటాన్ని అణచి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బి ఆర్ టి యు .వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల. కృష్ణయ్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం (బి ఆర్ టి యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు. మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటపల్లి. అనిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, పోలీసు అధికారులను, ప్రశ్నించారు ? వికారాబాద్ జిల్లాలో బి ఆర్ టి యు అనుబంధ సంఘమైన ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులను ,సభ్యులను ,అర్ధరాత్రి రెండు గంటల నుండి, జిల్లాలోని అన్ని గ్రామాలనుండి, అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వందలాది మంది ఆశ కార్యకర్తలను దౌర్జన్యంగా, బలవంతంగా, అరెస్టులు చేసి, నిర్బంధించ డం ఏంటని కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన ఆశ కార్యకర్తలల్లో అనేకమంది చంటిపిల్లల తల్లులు అని చూడకుండా, బాలింతలు అని చూడకుండా, మా పిల్లలను బడికి పంపాలని, మా భర్తలకు వంటలు చేసి టిఫిన్లు కట్టాలని చెప్పిన వినకుండా, మేము ధర్నాలకు వెళ్లడం లేదని, మేము నిన్ననే మా ఆందోళన, పోరాటం ముగిసిందని, చెప్పినా వినకుండా, అర్ధరాత్రి వేళల్లో పోలీసులు మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తూ, అరెస్టులు చేసి, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో స్టేషన్లో నిర్బంధించడం తీవ్రమైన చర్యగా బి.ఆర్.టి.యు .భావిస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్రంలో పోలీసు పాలన, నిర్బంధ పాలన, సాగిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కార్మికులకు నిరసన చెప్పే హక్కు, ఆందోళన, పోరాటాలు, చేసే హక్కులు లేవా? అని ప్రశ్నించారు గతంలో ఇంత నిర్బంధ పాలనను ఎన్నడూ చూడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు, ఉద్యోగులకు, ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు తెలంగాణ రాష్ట్రంలో , బి ఆర్ టి యు. కార్మికుల ఉద్యోగుల తరపున ఆందోళన, పోరాటలు, చేస్తూనే ఉంటామని వారు తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న కార్మికులకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, ప్రజలకు , రైతులకు, మహిళలకు, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గోరంగా విఫలం చెందారని, విమర్శించారు. సచివాలయంలో ఒకపక్క తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ మరోపక్క రాష్ట్రంలో మహిళలపై నిర్బంధకాండము కొనసాగించడం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఆశా కార్మికులకు, అంగన్వాడీ ఉద్యోగులకు, మున్సిపల్ ఉద్యోగులకు, గ్రామపంచాయతీ ఉద్యోగులకు, ఆటో కార్మికులకు, బీడి ,చేనేత కార్మికులకు, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బి ఆర్టియు ఆధ్వర్యంలో ఉద్యోగ కార్మికులకు అండగా, పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు, చేపడుతామని హెచ్చరించారు. లిఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్బంధ పాలనను, పోలీస్ పాలనను, ఆపాలని డిమాండ్ చేశారు.

కేజీన్నర గంజాయి సీజ్

నిందితున్ని అరెస్ట్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు

కేసు వివరాలు వెల్లడించిన సూర్యాపేట డిఎస్పి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మంగళవారం పట్టణ సిఐ వీర రాఘవులు ఆదేశాల మేరకు మధ్యాహ్నం సమయంలో ఎస్సై ఎం. ఏడుకొండలు తన సిబ్బందితో కలిసి సూర్యాపేట పట్టణములోని భీమవరం వైపు వెళ్ళు రోడ్ వెంబడి గల యల్లమ్మ దేవస్థానము దగ్గర వాహనాలను తనిఖీ చేస్తున్నాడని, మూడు గంటల సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బైక్ పై సూర్యాపేట వైపు వస్తు పోలీసు సిబ్బందిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా, అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించడం జరిగిందని సూర్యాపేట డిఎస్పి రవి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదరు వ్యక్తిని ఎస్ఐ ఆపగా అతనివద్ద గంజాయి ఉన్నది అని తెలిపినాడన్నారు. విచారించగా తన పేరు నిడిగంటి హరికృష్ణ అని, సూర్యాపేట మండలం తాళ్ల ఖమ్మం పహాడ్ గ్రామం అని, తాను ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తానని పోలీసులకు వెల్లడించారని డి.ఎస్.పి చెప్పారు. అతనికి సూర్యాపేట పట్టణానికి చెందిన పాలబిందెల సిద్దు, అనోజ్ లు స్నేహితులుగా ఉన్నారని, అలాగే వీరికి హైదరాబాద్ కు చెందిన శివ, ఆనంద్ కూడా స్నేహితులు కాగా వీరు అందరూ కలిసి అప్పుడప్పుడు బైక్ లపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని విశాఖపట్నము దగ్గర గల సీలేరు ప్రాంతానికి వెళ్ళి, అక్కడ గంజాయిని అమ్ముతున్న గుర్తుతెలియని వ్యక్తులవద్ద గంజాయిని కొనుగలు చేసుకొని, గంజుయిని వారి మోటారు సైకిల్ లపై తీసుకొని, సూర్యాపేట పట్టణానికి వచ్చి, కొంత గంజాయిని హైదరాబాద్ కు చెందిన శివ, ఆనంద్ లు, కొంత గంజాయిని సూర్యాపేటకు చెందిన హరికృష్ణ, పాలబిందల సిద్దు, అనోజ్ లు తీసుకునేవారు అని వివరించారన్నారు. శివ, ఆనంద్ లు కలిసి గంజాయిని సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ ప్రాంతాలలో గల బస్ ప్రాంతములో, రైల్వేస్టేషన్ ప్రాంతములో అమ్ముతు ఎక్కువ డబ్బులు సంపాదిస్తుండేవారన్నారు. హరికృష్ణ తన వద్ద ఉన్న కేజీన్నర గంజాయిని ఒక బ్లూ రంగు కవర్ లో వేసుకొని, ఖమ్మంకు తీసుకెళ్లి అక్కడ అమ్ముదామని అనుకోని తన బైక్ పై తన వద్ద ఉన్న 1½ కేజి గంజాయి కవర్ ని బైక్ ట్యాంక్ కవర్ లో పెట్టుకొని, తన ఇంటివద్ద నుండి బయలుదేరి పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని పట్టుబడి చేసి, అతని బైక్ ట్యాంక్ కవరి లో ఉన్న ఒక బ్లూ రంగు కవర్ ను బయటకు తీసి, గంజాయి సీజ్ చేయడం జరిగినదనీ డిఎస్పి వివరించారు. ఈ కేసులో ఉన్న అందరినీ త్వరగా పట్టుబడి చేస్తామని డిఎస్పి తెలిపారు. బాగా పని చేసిన ఎస్సై ఏడుకొండలు, సిబ్బంది కర్ణాకర్, శివ, రవి లను డి.ఎస్.పి రవి అభినందించారు.డి.ఎస్.పి వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్సైలు లు ఏడుకొండలు, సైదులు, సిబ్బంది ఉన్నారు.

సీఎం కప్పు పోటీలను జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రారంభించిన మండల అధికారులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 10

మునగాల:మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు 2024 క్రీడ పోటీలను మునగాల మండల నికి చెందిన అధికారులు ప్రారంభించారు.ఈపోటీలలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మునగాల మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీని దయాల్,మండలవిద్యాధికారి పి వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ అజం బాబా, మరియు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 10):

పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం పరిధి 4వ, వార్డు సాయినగర్ కాలనీకి ఫేస్ -2 చెందిన ఇమ్మడి సత్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.వారి కుటుంబానికి సంతాపం తెలిపి,ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయంగా వారి సతీమణి మంజులకు వడ్డేపల్లి ప్రతాప్ రెడ్డి ఫౌండేషన్ తరపున రూ:5,000/- చెక్కును అందజేసిన స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి.

60 ఫీట్ల రోడ్డు నందు కార్డెన్ అండ్ సర్చ్

సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ కేంద్రం నందు గల 60 ఫీట్ల రోడ్డు విద్యానగర్ ప్రాంతాల్లో సూర్యాపేట పట్టణ పోలీసులు కార్డన్ అండ్ సర్చ్ కార్యక్రమం ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. అనుమతి పత్రాలు లేనటువంటి 52 ద్విచక్ర వాహనాలను మూడు ఆటోలను సీజ్ చేశామని తెలిపారు. ప్రజలకు మహిళలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించడంలో భాగంగానే ఆకస్మికంగా కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించామని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత, దొంగతనాల నివారణ, సీసీ కెమెరాలు ఏర్పాటు, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత మొదలగు అంశాల గురించి ప్రజలకు వివరించారు. వాహనదారులు వాహనాలకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. గుర్తింపు లేని వారికి అనుమానితులకి కొత్త వ్యక్తులకు ఇండ్లు కిరాయికి ఇవ్వవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, రూరల్ సీఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో చందానగర్ 110 డివిజన్ నూతన అధ్యక్షుడిగా మధు కుమార్ ఉప్పుటూరి గెలుపు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ 110 డివిజన్ నుండి మధు కుమార్ ఉప్పుటూరి, గెలిచిన సందర్భంగా మధు కుమార్, మాట్లాడుతూ,శేరిలింగంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో చందానగర్ 110 డివిజన్ ప్రెసిడెంట్గా నా మీద నమ్మకం ఉంచి గెలిపించిన అన్ని వర్గాల యువతి యువకులు కృతజ్ఞుడనై ఉంటానని మీరు ఇచ్చిన విజయోత్సాహంతో మరింత బాధ్యతాయుక్తంగా నడుచుకుంటానని తెలియజేస్తూ నన్ను ప్రోత్సహించి గెలిపించిన యువతి యువకులకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ. మీ మధు కుమార్ ఉప్పుటూరి, చందానగర్ 110 డివిజన్ నూతన అధ్యక్షుడు..

చందానగర్ డివిజన్ అభివృద్ధి పథంలో ముందుంది

కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష ఎన్ క్లేవ్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో నుతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు..సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో గుత్తేదారులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేనియేడల వారి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను సుచించారు..చందానగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌళిక వసతులు కల్పనే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రవి,చౌదరి,హుస్సేన్ చందానగర్ ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు అనుచరుల దాడి

హైదరాబాద్:డిసెంబర్ 10

మంచు ఫ్యామిలీ రచ్చ రోడ్డుకెక్కింది.. తాజాగా జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటికి మంచు మనోజ్ దంపతులు చేరుకున్నారు. మంచు మనోజ్ వాహనాన్ని గేట్ దగ్గరే బౌన్సర్లు ఆపేశారు. అనంతరం లోపలి వెళ్లిన మీడియా పై మోహన్ బాబు, అతని అనుచరులు దాడి చేశారు. మీడియా పై మోహన్ బాబు అరాచకం సృష్టించారు. మీడియా ప్రతినిధి పై మోహన్ బాబు దాడి చేశారు. జల్ పల్లి లోని మంచు టౌన్ దగ్గర మంచు మనోజ్ హంగామా చేశారు. లోపల ఏం జరుగు తుందో తెలుసుకోవడానికి వెళ్లిన మీడియా ప్రతినిధుల పై మోహన్ బాబు దాడి చేశారు. మీడియా ప్రతినిధుల మైక్ లాక్కొని మీడియా పై దాడి చేశారు మోహన్ బాబు. ఈ దాడిలో పలువురికి గాయా లు అయ్యాయి. కోపాన్ని ఆపుకోలేక మీడియా ప్రతినిధుల పై దారుణంగా దాడి చేశారు. మోహన్ బాబు పై మనోజ్.. అలాగే మనోజ్ పై మోహన్ బాబు ఒకరి పై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. తన భార్య పిల్లల పై దాడి చేశారని మనోజ్ ఆరోపిస్తున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నీలగిరి వార్త పాలకీడు

తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ జాతిపిత మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మరియు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె టి ఆర్ మన ప్రియతమ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి. మరియు హుజూర్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్శింహ రెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి ఆదేశాలతో ఈరోజు పాలకవీడు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమావత్ అశోక్ నాయక్ అందే లక్ష్మీనారాయణ. రవి నాయక్, సిద్దు,, సోమిరెడ్డి,, శ్రీనివాస్ రెడ్డి,, శేంభి రెడ్డి,, లక్ష్మ రెడ్డి,, అశోక్,, లచ్చి రెడ్డి, సాయి మరియు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని ఇట్టి కార్యక్రమానికి విజయవంతం చేశారు.

వాడ వాడ కమ్యూనిస్టు ఛాయలు కనిపించే లాగా వాల్ రైటింగ్

నీలగిరివార్త /డిసెంబర్ 10 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఊరు ప్రతి వాడ లో (సిపిఐ) కమ్యూనిస్టు ఛాయలు కనపడే విధంగా వాల్ రైటింగ్ రాయించారు ,ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి పలుచోట్ల వాల్ రైటింగ్ రాయించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల గొంతుగా వినిపించే కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30న నల్గొండ జిల్లా కేంద్రంగా జరగనున్న భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు వాదులు కార్మిక కర్షక లు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు, ఆయన వెంట దామరచర్ల మండల కార్యదర్శి లింగ నాయక్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల రాములు, నాయకులు సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

సచివాలయంలో పెట్టిన విగ్రహంలో హస్తం గుర్తు పెట్టారు

బతుకమ్మను తీసేయడంపై మండిపాటు

తెలంగాణ తల్లి రూపం మార్చడం దారుణం

భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. కుట్రలకు పాల్పడటమే కాకుండా ప్రజాభిప్రాయన్ని పట్టించుకోవడం లేదన్నారు. సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను తాము తిరస్కరిస్తున్నామని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడం దారుణమని మండిపడ్డారు. బతుకమ్మ తెలంగాణ ప్రత్యేక పండుగ అని, అలాంటి బతుకమ్మను తొలగించి హస్తం పార్టీ గుర్తును పెట్టడంపై నిలదీశారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నా రన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకంను నిర్వహించారు. ఈ సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదలుగానే ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్రను, కేసీఆర్ పాలన ఆనవాళ్లు లేకుండా చేయాలనే కుటిల ప్రయత్నాలు సాగవన్నారు. విగ్రహం నమూనాను మార్చినందుకు నిరసనగా పాలాభిషేకం చేసినట్లుగా వెల్లడించారు.

ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం సరికాదన్నారు. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయని... కానీ పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అన్నారు. అలాంటి బతుకమ్మను తెలంగాణ తల్లి నుంచి తొలగించారని, ఇది మంచి పద్ధతి కాదని వెల్లడించారు. ప్రజల తరుపున భారాస పోరాడుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి వస్తామని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

బి హెచ్ఈఎల్‌లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ కవిత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, గచ్చిబౌలి నుండి రాజనీతి శాస్త్ర విభాగపు ఆచార్యులు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " మానవ హక్కులనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 10తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమును ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం 'మా హక్కులు, మన భవిష్యత్తు ఇప్పుడే' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 1948 డిసెంబరు 10వ తేదీన 423(%×%) మానవ హక్కులపై తీర్మానానికి ఆమోదం తెలిపింది. అప్పటినుండి ప్రపంచ దేశాలన్నీ డిసెంబరు 10నాడు మానవ హక్కుల దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా మారింది. హక్కులనేవి రెండు విధాలుగా ఉంటాయి.

1. జన్మతః లభించేది – జీవించే హక్కు.
2. రాజ్యాంగ పరంగా లభించే హక్కులు" అని అన్నారు.

"మానవ హక్కులు అంటే కేవలం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు సంబంధించిన అంశాలే కాదు. సార్వత్రిక సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాలదే. మానవహక్కుల ఉద్యమం 1970వ దశకంలో పశ్చిమ ఐరోపాలోని మాజీ సమాజవాదులు (సామ్యవాదులు) ప్రధానంగా ఐక్యరాజ్యసమితి మరియు లాటిన్ అమెరికాల తోడ్పాటుతో ప్రారంభమయినది. ప్రభుత్వాలలో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ప్రజలలో అశాంతి చేసుకోవడం వలన ఇటువంటి ఉద్యమాలు ప్రారంభమవుతాయి. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్షకు లోనుకాకుండా ప్రశాంతంగా జీవించాలి. జాతి, మత, రాజకీయ, వ్యక్తిగత కారణాలతో ప్రజలు ఇబ్బందికి గురి కారాదు.

మానవ హక్కుల ప్రధాన లక్ష్యాలు.

జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ మరియు ఇతర కారణాలతో వివక్ష లోనుకాకుండా జీవనం గడపాలి.

చిత్రహింసలు, కరత్వంనుండి బయటపడటం.

వెట్టిచాకిరి, బానిసత్వం వంటి దురాచారాల నుండి రక్షణ పొందడం.

నిర్బంధము లేని జీవన విధానం ఉండాలి.

స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు ఉండాలి.

సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు ఉండాలి.

బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి.

విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండాలి.

భావ ప్రకటన, స్వాతంత్ర్యపు హక్కు ఉండాలి.

ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు ఉండాలి.

1993లో మానవహక్కులఅభివృద్ధి,పరిరక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఒక హై కమిషనర్ ను నియమించింది" అని అన్నారు. భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణకై 1993లో చట్టాన్ని ఆమోదించారు. భారత ప్రభుత్వం 1993 అక్టోబరు 12వ తేదీన మానవ హక్కుల కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ కమీషన్ చట్ట బద్ధమైన, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. కానీ దీనికి రాజ్యాంగ భద్రత లేదు. ఈ కమీషన్ రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగా ప్రజలకు కల్పించిన హక్కుల రక్షణ బాధ్యతను చేపడుతుంది. జాతీయ మానవ హక్కుల కమిషనులో ఒక ఛైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు. అవసరమైన సందర్భంలో వీరిని తొలగించే అధికారము రాష్ట్రపతికి ఉంటుంది. ఇలానే రాష్ట్రాలలో కూడా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉంటుంది. ఈ కమీషన్ ను గవర్నర్ గారు నియమిస్తారు. దీనిలో ఒక ఛైర్మన్, ఇద్దరు కమీషన్ సభ్యులు ఉంటారు. వారు కూడా రాష్ట్ర హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తిని ఛైర్మన్ గా నియమిస్తారు. సభ్యులలో ఒకరు రిటైర్డ్ న్యాయమూర్తి మరియొకరు మానవ హక్కులలో పరిజ్ఞానం ఉన్నవారు. రాష్ట్ర స్థాయిలో కూడా ముఖ్యమంత్రి అధ్యక్షతన విధానసభ స్పీకర్, రాష్ట్ర హోంమంత్రి, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉంటారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ యొక్క నియమాలన్ని వీరికి కూడా వర్తిస్తాయి.

మానవ హక్కుల కమిషన్ విధులు.

మానవ హక్కులను పరి రక్షించడం.

కారాగారంలో ఉన్న ఖైదీలకు కనీస సౌకర్యాలు కల్పించే విషయాలపై మార్గదర్శకాలు ఇవ్వడం.

మానవ హక్కుల రంగంలో పరిశోధనలు చేపట్టడం లాంటివి" అని అన్నారు.

"మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమీషన్ బాధ్యత వహిస్తుంది. ప్రతి ఒక్కరూ కూడా మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. మానవ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. పౌర సమాజం కూడా చురుకైన పాత్రను పోషించాలి" అని తెలిపారు. మానవహక్కుల ఉద్యమం లో అనేక ప్రభుత్వేతర సంస్థలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిలో 1) అమ్నేస్టీ ఇంటర్నేషనల్ 2) హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రముఖమైనవి.

ఈ కార్యక్రమంలో వైస్ పెన్సిపల్. డా. అభిజిత్ , అధ్యాపకులు వి సత్యప్రకాష్ , ప్రజ్వల , జ్యోతిర్మయి విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, , శివరామకృష్ణ అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన పిఏ సి ఛైర్మన్ గాంధీ

పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద 4 కోట్ల రూపాయల అంచనావ్యయంతో జరుగుతున్న నాల విస్తరణ పనులను, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ ఎంసి ఇంజనీరింగ్ విభాగంఅధికారులతో పి.ఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కలిసి పరిశీలించారు.

సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినది అని, పనులు తుది దశలో ఉన్నాయి అని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని, త్వరలో నే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణము పై మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పై అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని , ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను ,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు, లింక్ రోడ్లు, ఫ్లై ఓవర్ లు, అండర్ పాస్‌లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని, నాల విస్తరణ పనులు చేపట్టడం వలన వర్షాలకు పెద్దగా ఇబ్బంది ఏమి కలగలేదు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎంసి అధికారులు ఈఈ %+ఎ౯% ప్రసాద్ , డిఈ ఆనంద్, ఏ ఈ భాస్కర్, నాయకులు యాదగిరి గౌడ్, రవీందర్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఆకస్మిక తనిఖీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్నం భోజనం మెనూ ను విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరి శీలించారు.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైనఆహారం అందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యా ర్థులకు అందుతున్నమెను వివరాలు,ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వంటశాలలోని, బియ్యాన్ని, సరుకులను నాణ్యతను పరిశీలించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్‌కు ,వంట సిబ్బందికి పి ఏ సిచైర్మన్ గాంధీ తెలియజేశారు.

విద్యార్థులకు శుచి శుభ్రతతో కూడిన చక్కటి రుచికరమైన భోజనం అందించాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని , విద్యార్థులకు మంచి పౌష్టికాహారం తో కూడిన భోజనం తో పాటు మంచి విద్య ను అందించినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తును ఇచ్చినవారం అవుతామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు . మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ,మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిఆరోహించాచాలని విద్యార్థులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు యాదగిరి గౌడ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్ జి కే కాలనీలో ఉన్న బస్తీ దవాఖానా ప్రక్కన గ్రౌండ్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద హేళన చేస్తూ, మహానుభావున్ని దుర్భాషలాడుతూ దూషించిన రాజ్ కుమార్ పై ఈ రోజు కుషాయిగూడ ఏ.సీ.పి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో మల్కాజిగిరి మాల సంఘం నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే స్పందించిన ఏ.సీ.ప్ని తగు చర్యలు తీసుకొని చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య, ఉపేందర్,గణేష్,బైరు అనిల్, గుజ్జుక పరుశురాం మల్లేష్, పాండు మరియు మాల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,

అందంగా గోడలు.. ఆకర్షించే కూడళ్లు

హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 10):

నగర సుందరీకరణలో భాగంగా మున్సిపాలిటీ అధికారులు రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘం పరిధిలోని 10,వ,వార్డు, కల్వంచ శాంతి నగర్ లోని ఈస్ట్ కమ్యూనిటీ హాల్ ముందు హయత్ నగర్ బస్సు డిపో గోడకు, హయత్ నగర్ కోర్టు గోడలకు ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి అందాలు కళాకృతులను చూపరులను ఆకర్షిస్తున్నాయి. అటుగా వెళ్లే వాహన దారులు, పాదచారులు వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. శాంతి నగర్ కాలనీలో పురాతన గోడలకు వేసిన ప్రకృతి అందాలు, మైమరిపించే బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి.

మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు మృతి బాధాకరం

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొండమల్లెపల్లీ మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా నాయకులు అందుగుల ముత్యాలు గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాధానికి గురైనారు. అప్పుడు నల్లగొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారు కొండమల్లేపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో గల వారి నివాసంలో భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఉండి నిస్వార్థంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసాడని గుర్తు చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించాడని తెలిపారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల తోడుగా వుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా పార్లమెంట్ కో-ఆర్డినేటర్ ఎమ్. ఏ సిరాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎమ్. ఏ కైజర్ ఖాన్, బంజారా సంఘం మండల అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎస్సి సెల్ నాయకులు అందుగుల లింగయ్య, వస్కుల బక్కులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, కోట్ల జగదీశ్ పటేల్, మాజీ సర్పంచ్ రామావత్ రవి నాయక్, నీలం శ్రీనివాస్, పందుల వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
స్థానిక కొండమల్లేపల్లి చౌరస్తా నందుగల శ్రీ సీతారామచంద్ర మౌలీశ్వర స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం గణపతి హోమం చేశారు. తర్వాత అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు. తదనంతరం భక్తులు, మహిళల చే సహస్ర కుంకుమార్చన పూజ నిర్వహించారు. మండల పూజ కార్యక్రమంలో మల్లెపల్లి కి చెందిన భక్తులు పాల్గొన్నారు. గుడి పరిసర ప్రాంగణం మొత్తం అయ్యప్ప స్వామి ఆంజనేయస్వామి మాలదారులు అదేవిధంగా భక్తులతో కిటకిట లాడింది. అయ్యప్ప స్వామి నామస్మరణ మార్మోగేల చౌరస్తానందు నాలుగు రహదారులను మైకుల తో ఏర్పాటు చేసినారు. పూజ అనంతరం కొండమల్లేపల్లి సాయి సిద్ధార్థ పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. పెట్టి పూజ కార్యక్రమంలో గురు స్వాములు ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, దేవాలయ పురోహితులు గణపతి శర్మ, సదాశివశర్మ, జయప్రకాశ్ శర్మ, అయ్యప్ప మాల ధారణ స్వాములు కృష్ణ, గోపి, నాగేష్, గణేష్, సతీష్, జనార్ధన్, అశోక్, పాండు, తదితర అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివ స్వామి మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం

గట్టుప్పల్ నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 10:
తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్ని వ్యతిరేకిస్తూ గట్టుప్పల్ మండలం కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చివరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతోపాటు 420 హామీలను అమలు చేయకుండా తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, మాజీ ఎంపిటిసి గొరిగే సత్తయ్య మాజీ సర్పంచ్ కర్నాటి అశోకు, బరిగెల లింగయ్య, పున్న కిషోర్, కర్నాటి అబ్బయ్య, ఆనందు, యాదయ్య పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీరామ్ సాగర్ నీటిని విడుదల చేసి మునగాల, నడిగూడెం, మోతే మండలాల చివరి భూముల వరకు నీరందించాలి

మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 10

మునగాల:- శ్రీరాంసాగర్ నీటిని మునగాల నడిగూడెం మోతే మండలాలకు చివరి భూముల వరకు నీటిని అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అమరవీరులస్మారక భవనం నందు చందా చంద్రయ్య అధ్యక్షతనజరిగినది. ఈ సమావేశములో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ, శ్రీరాంసాగర్ నీటిని మునగాల నడిగూడెం మోతే మండలాలకు నీరును అందించాలని శ్రీరామ్ సాగర్ కాలువ పైన షట్టర్లు ఫిట్ చేయించి సంబంధిత అధికారులు పర్యవేక్షణలో నీరును చివరి వరకు అందించాలని. సాగర్ ఎడమ కాలువల లిఫ్టులను ప్రభుత్వమే నడపాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేసి వ్యవసాయాన్ని పండుగగా చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని రైతాంగాని ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. అట్లాగే సన్న,దొడ్డు ఏ వొడ్లు పండించాలనేది రైతుల నిర్ణయించుకుంటారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ధాన్యానికి రూ 500 /-లు బోనస్ చెల్లించాలని కోరినారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీమండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు,సిపిఎం పార్టీజిల్లా కమిటీసభ్యులు బచ్చల కూర స్వరాజ్యం,జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, మండల కమిటీసభ్యులు స్టాలిన్ రెడ్డి, మండవ వెంకటాద్రి, ఉపేందర్, జ్యోతి, వెంకటకోటమ్మ, నాగయ్య, మల్లారెడ్డి, సైదులు, పిచ్చయ్య, నరసయ్య, కృష్ణారెడ్డి,సతీష్, సతీష్ పాల్గొన్నారు.

ఆశకార్యకర్తల ముందస్తు అరెస్టులు ఖండిస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:డిసెంబర్ 10:

మునగాల:ఆశకార్యకర్తల సమస్యల పరిష్కరించాలని హైదరాబాద్ ఎన్.హెచ్.ఎం. కార్యాలయం ముందు ధర్నాకు వెళుతుంటే, ముందస్తు అరెస్టులు సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలోని పీహెచ్సీల ముందు నిదర్శన తెలియజేయాలని సి.ఐ.టి.యు.ఇచ్చిన పిలుపు మేరకు ఆశాలను ఈ నిరసనకురాకుండా అడ్డుకునేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు పోలీసులు మండలంలోని ఆశకార్యకర్తలను మంగళవారం ముందస్తు గా అరెస్ట్ చేశారు,ఈసందర్భంగా సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ, అధికారంలో నుండి పది సంవత్సరాలపాటు తమ తమ సమస్యలు పరిష్కరించకుండా వేతనాలు సకాలానికి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నామని గత ప్రభుత్వం రెండుసార్లు లెప్రసి సర్వే నిర్వహించి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని ఇప్పుడు మరల లెప్రసీ సర్వే చేయాలని తమ ద్వారా సర్వే చేస్తున్నారని దీనికి ఫిక్స్డ్ వేతనంఅందించాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 26000/ వేతనాన్ని అందించాలని,ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు,తమసమస్యల పరిష్కారానికిప్రభుత్వంకృషి చేయకుంటే తాముకూడా ఉద్యమంనిర్వహిస్తామనిఅన్నారు అరెస్ట్ అయినవారిలో, సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం,ఆశావర్కర్లు యూనియన్ జిల్లా నాయకులు ఎస్ వాణి, కె అనిత, వై లక్ష్మి, కే రమణ, బి లక్ష్మి, ఏ సైదమ్మ, ఎం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: డిసెంబర్10

మునగాల:రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదిన కానుకగా రాష్ట్రసచివాలయం ముందు నూతనంగాఆవిష్కరణ చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ రాష్ట్ర ప్రజలఅధికారిక విగ్రహం కాదని కేవలం కాంగ్రెస్ పార్టీ తల్లి మాత్రమేనని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ అన్నారు,
మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు మునగాల మండల బిఆర్ఎస్ కమిటీఆధ్వర్యంలో మండల కేంద్రంలోని,తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రస్థానంలోనే తెలంగాణతల్లి ఆవిరిభవించింది అని,నాడు ప్రజల ఉద్యమ ఆకాంక్షలకనుగుణంగా తెలంగాణ తల్లిని కేసీఆర్ నాయకత్వంలో ఆనాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు తీర్చిదిద్దితే, నాటి మలిదశ ప్రత్యేక తెలంగాణఉద్యమంలో ఏమాత్రం పాత్రలేని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న డిసెంబర్ 9న రాష్ట్ర సచివాలయంలో నూతనంగా ప్రతిష్టించిన తెలంగాణతల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత పార్టీ తల్లి గాని పరిగణిస్తాం అని వారన్నారు, ఉద్యమ ఆకాంక్షల నుండి పుట్టి స్వరాష్ట్రాన్ని సాధించడానికి కీలకపాత్ర పోషించిన నాటి తెలంగాణ తల్లి విగ్రహమే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిమాన తెలంగాణ తల్లి అని, తెలంగాణ రాష్ట్ర ప్రతి అణువణువునా కేసీఆర్ ముద్ర ఉంటుందని, గత 10 సంవత్సరాల కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ ప్రజల అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ముద్ర చెడపడం రేవంత్ రెడ్డి వల్ల కాదు అని వారుపేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్ పి రామయ్య, నాగిరెడ్డి, చెన్నారెడ్డి,చీకటి శ్రీను,వల్లోజు వసంత కుమార్, దేవులపల్లి అంజి, గురుమూర్తి, నారగాని వెంకన్న, గడ్డం లక్ష్మీనారాయణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ ఉత్సవాలను జయప్రదం చేయండి

జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి

చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 10:
ఈనెల30న, నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ100 వసంతాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేపల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం లో జరిగిన మునుగోడు నియోజకవర్గస్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో అనేకమంది ఉరికంబాలు ఎక్కి త్యాగాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ పొందిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఫ్యూడల్ విముక్తి కొరకు పాలనను అంతమొందించి, పోరాటాలు చేసి విజయం సాధించిన ఉజ్వల చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై మతోన్మాద విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపట్టవలసిన తక్షణ కర్తవ్యం ఉందని అన్నారు.జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులనుయుద్ధ పాతిపదికన పూర్తి చేయాలని, ఎస్ ఎల్ బి సి, డిండి, కిష్టరాంపల్లి, శివన్న గూడెం ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ,మునుగోడు నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవాలని పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గురుజ రామ చంద్రం, ఆర్అంజా చారి, బొల్గురి నరసింహ, తీర్పారి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శులు నలపరాజు సతీష్ కుమార్, చాపల శ్రీను, ఈదుల భిక్షం రెడ్డి, సుదనబోయిన రమేష్, పల్లె యాదయ్య,బొడ్డువెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కైలాసపురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు ఏఎంసీ చైర్మన్ ఐ నాల చైతన్య మహేందర్ రెడ్డి

మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామ పంచాయతీ పరిధిలో గల కైలాసపురం కన్యకా పరమేశ్వరి ఆలయంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గారి ఆధ్వర్యంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ నిర్వాహకులు చైర్మన్ గారిని సన్మానించారు అనంతరం అభిషేకం కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు తాజా మాజీ ఉప సర్పంచ్ భవాని వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఐవీఎంసీ అధ్యక్షులు ఉప్పల రాజ్యలక్ష్మి జనరల్ సెక్రెటరీ భూమా కల్పన సత్యనారాయణ ఐవీఎంసీ హైదరాబాద్ అధ్యక్షులు సునందరాణి వెంకటేష్ గుప్తా కుకుటపు ఝాన్సీ నాగేందర్ కోడిత్యాల పద్మ సంతోష్ బుస శ్రీనివాస్ కృష్ణవేణి ప్రముఖ వ్యాపారవేత్త చకిలం శ్రీవాణి రమేష్ గుడిపాటి సంతోష్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాత్మక సమాజంలో ఎన్ హెచ్ ఆర్ సి పాత్ర ఎనలేనిది

ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి ఆవిర్భావ దినోత్సవం

2024 25 క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు, ఆర్.బి రాథోడ్ కార్యదర్శి సయ్యద్ గౌస్ పాష

ఉత్తమ సేవలందించిన ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు ప్రశంస పత్రాలు

ఎన్ హెచ్ ఆర్ సి ప్రజా హక్కులను పొందేందుకు పనిచేస్తుంది

భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

దేవరకొండ నీలగిరి వార్త
నిర్మాణాత్మకమైన సమాజ నిర్మాణంలో ఎన్హెచ్ఆర్సి సభ్యులు ముఖ్యపాత్ర పోషించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లి లో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జాతీయ మానవ హక్కుల సమితిలో పనిచేయడానికి పదుల సంఖ్యలో వస్తున్నారని ఇది మంచి శుభ పరిణామం అని తెలిపారు. సమస్యలు పరిష్కరించుకోవడం కోసం ప్రజలు ఎన్ హెచ్ ఆర్ సి ని సంప్రదించాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరికి హక్కుల పొందే చట్టాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. నిర్భయంగా తమ హక్కులను పొందాలని అప్పుడే ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని అందుకోసం ఎన్ హెచ్ ఆర్ సి లో లీగల్ అడ్వైజర్స్ అందుబాటులో ఉన్నారని వారిని సంప్రదించాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా మాట్లాడుతూ సమాజంలో ఎన్ హెచ్ ఆర్ సి మంచి పాత్ర పోషిస్తుందని సభ్యులు సైతం సమాజానికి ప్రజల హక్కులను కాపాడడం కోసం కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా జిల్లా అధ్యక్షులు తడకమళ్ళ బిక్షమయ్య న్యాయవాది జున్ను దయ ముప్పి అంజన్ గంజి యాదమ్మ పెద్ది శెట్టి సత్యనారాయణ మాతంగి సురేష్ సమీ రుద్దీన్ బండి నరేష్ ,ఆల్తాఫ్, గార్లపాటి శ్రీను, అనిల్, ఆరిఫ్, తుకారం, ధనరాజ్ ,ఎన్ హెచ్ ఆర్ సి వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారుల హైదరాబాద్ సదస్సుకు సమాయత్తము

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయంలో జిల్లా ఉద్యమ కళాకారుల హైదరాబాద్ సదస్సుకు సమాయత్తం కొరకు నిర్వహించిన సమావేశమునకు రాష్ట్ర ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభించారు ఇట్టి సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా కళాతపస్వి ఎలా పోశేట్టి పాల్గొన్నారు కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ విభాగం కన్వీనర్ బొడ్డు రాములు. జిల్లా సలహాదారులు బొజ్జ కనకయ్య నేరెళ్ల తిరుమల గౌడ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి రాష్ట్ర సభ్యురాలు జానకి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండ స్వామి పాల్గొని కళాకారుల సదస్సులో వారి మాటలతో కళాకారులను ఉత్తేజపరిచారు.

కార్యక్రమంలో కనపర్తి హనుమాన్లు లక్ష్మీరాజం బుర్రి శంకరయ్య డోంగరి లక్ష్మీరాజం ఆడెపు చందు. గుమ్మడి రాజేషంగౌడ్ సుద్దాల దేవయ్య వీర్నపల్లి కిషన్ గౌడ్ సుద్దాల దేవయ్య రాజయ్య బిల్ల వెంకట్ నరసయ్య చిలుముల రమేష్ చారి లింగయ్య స్వప్న పందిరి విజయ పడి గెల ప్రమీల కోరే రేణుక తది తరులు పాల్గొన్నారు కార్యక్రమం ను విజయవంతం చేసినందుకు జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.

దోమకొండలో హెచ్ ఐ వి పై అవగాహన కోసం విస్తృత ప్రచారం

జిల్లా హెచ్ ఐ వి ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కోసం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఇటీవల కాలంలో విస్తృత ప్రచారం చేస్తుందని కామారెడ్డి జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ లో సంచార వాహనపు ఎల్ఈడి చిత్ర ప్రదర్శనతో అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... హెచ్ఐవి ని వారించడానికి అవగాహన ముఖ్యమని భావించి ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశామన్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలో పది రోజులపాటు సంచార వాహనం ద్వారా హెచ్ఐవి, ఎయిడ్స్ ,సుఖ వ్యాధులపై ఎల్ఈడి తెరపై చిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారు ఎల్ఈడి చిత్ర ప్రదర్శనను తిలకించి, అవగాహన కల్పించుకోవాలని కోరారు. 2030 నాటికి హెచ్ఐవిని నిర్మూలించే దిశగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రభు కిరణ్, సిహెచ్ సి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి యాదగిరి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిపిఎం చల్లా సుధాకర్, ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు, వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం డి ఆర్ పి గర్దాస్ సుధాకర్, రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బుర్రి రవికుమార్, బిజెపి మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, లింకు వర్కర్ బాలకిషన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీవిద్య, అవుట్రీచ్ వర్కర్లు సాయి, మీనా రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు బొమ్మెర మహాదేవ్, దేవరగట్టు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కోసం భూమిని ఇవ్వడానికి ముందుకు వచ్చిన యజమానులకు ధన్యవాదాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి లింగపూర్ శివారులోని బృందావన్ గార్డెన్ వరకు దేవునిపల్లి, లింగాపూర్ శివారు లో లే అవుట్లు చేస్తున్న భూ యజమానులు హై టెన్షన్ వైర్ కింద 83 ఫీట్ల రోడ్డు వేయటానికి తమ భూములు మున్సిపల్ కి గిఫ్ట్ డీడ్ చేయానికి అంగీకారం తెలుపుతున్నామని జిల్లా కలెక్టర్, అడీప్షల్ కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ కి లేఖలు అందజేయటము జరిగింది. ఈ ప్రాంతములో హై టెన్షన్ విద్యుత్ తీగలు ఉన్నందున 83 ఫీ రోడ్డు వేయాలని గతంలో లికామారెడ్డి శాసన్న సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంలో వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు 83 ఫీట్ల రోడ్డుకి మార్కింగ్ చేయటం జరిగింది. కామారెడ్డి సబ్ స్టేషన్ నుండి 83 ఫీట్ల రోడ్డు వేస్తే పట్టణంలో ట్రాఫిక్ సమస్య కొంత వరకు తగ్గటమే కాకుండా నిజామాబాద్ వైపు వెల్లె వారికి గమ్యస్థానం చేరటం సులభ తరం అవుతుందని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తెలపటం జరిగింది. రోడ్డు కోసం భూమి నీ ఇవ్వడానికి ముందుకు వచ్చిన యజమానులకు ధన్యవాదాలు తెలపటం జరిగింది.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు అఖిలపక్ష సమావేశం

అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ వేములవాడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు సమావేశాన్ని నిర్వహించుకున్న ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ మార్పాలని అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి పై ఉన్న వివిధ అభిప్రాయాలను తొల గించాలని అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించు కున్నామ న్నారు అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీ కరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సేకరిం చాలని వారు కోరుకున్నారు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతులమీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్ సిరిగిరి రామచందు గోలి మహేష్ దుమ్మ ఆనంద్ సంటి అంజిబాబు గుండా థామస్ మూలే కిషోర్ బొడ్డు రాములు జక్కల యాదగిరి జింక శ్రీధర్ సిరిగిరి శ్రీకాంత్ పిట్టల సతీష్ లింగంపల్లి కిరణ్ గుడిసె మనోజ్ కుమార్ వంకయాల మహేశ్వర్ తాళ్లపల్లి నాగరాజ్ బొజ్జ చంద్రమోహన్ చర్ల రమేష్ చర్ల బాలు ఆర్ ఎం వేణుగోపాల్ గుడిసె అరుణ్ కొల్లురి అమర్ జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాల యంలో జిల్లా కార్యదర్శిల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ జనవరి 25, 26, 27, 28 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 13 నుంచి ప్రారంభమయ్యే సిపిఎం పార్టీ ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి 13వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రానికి సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వస్తున్నారు. కావున జిల్లాలోని శాఖ కార్య దర్శిలు, జిల్లా కమిటీ సభ్యులు అందరూ కూడా 13వ తేదీన జిల్లా కేంద్రానికి రావాలని జిల్లా కేంద్రంలో జరిగే ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లాలో రైతాంగ ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు భూమి సమస్యలు ఇంటి స్థలాల సమస్యలు రేషన్ కార్డులో పెన్షన్లు అలాగే కార్మిక సమస్యలు దాంట్లో ప్రధానంగా బీడీ కార్మిక సమస్యలు రైతు, వ్యవసాయ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళా సమస్యలు పరిష్కారానికి జిల్లా అభివృద్ధికి ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడింది అని అన్నారు. పెట్టుబడిదారుల యజమానుల డబ్బులు సిపిఎం పార్టీ తీసుకోదు కాబట్టి సిపిఎం పార్టీ ప్రజల పార్టీ కాబట్టి కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రజల వద్దకు వస్తున్నది కావున కామారెడ్డి జిల్లా ప్రజలు పట్టణ ప్రజలు పార్టీని ఆదరించి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు ముధం అరుణ్ రేక నర్సింలు సత్యం నారాయణ బాలరాజు హైమద్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ 23వ వార్షికోత్సవం

మహా అన్నదాన కార్యక్రమం...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ అనగా లక్ష్మీదేవి దర్శన కార్యక్రమము మరియు పాదుక,తులసి కోట దర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి అన్నదాతలుగా కామారెడ్డి పట్టణానికి చెందిన చిలువేరి మారుతి శ్రీదేవి దంపతులు ముందుకు రావడం జరిగింది. వారికి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి సన్మానాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో శ్రీ అనగా లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్టాపన జరగడం చాలా సంతోషదాయకమని దేశం లోనే రెండో దేవాలయం గా కామారెడ్డి ప్రతిష్ట చెందిం దని,ఆదిలాబాద్ కరీంనగర్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి భక్తులు పెద్ద సంఖ్యలో రావడం ఆలయ విశిష్టతను తెలియజేస్తుందని,ప్రతి మంగళవారం పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ సామా జిక సేవా కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి సేవా సంఘం ఎంతో ఆదర్శంగా నిలిచిందని సేవకులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి కావా ల్సిన సహాయ సహకారాలను తనవంతుగా అందజేస్తానని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మ భగవాన్ల ఆశీస్సులను పొందడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ఆర్థికంగా సహకరించిన కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పప్పుల రాజేంద్రప్రసాద్ శ్రావణి దంపతులు,కొమిరిశెట్టి దిగంబర పావన,పబ్బ వెంకటేష్ అరుణ,పబ్బ వెంకటేష్ జ్యోతి,డాక్టర్ మధుకర్ నిజా మాబాద్,ఓంకార స్వరూపిణి ఆర్మూర్,గంజి శ్రీనివాస్ శ్రీదేవి, పసునూరి జగదీశ్వరి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మ భగవానుల ఆశీస్సులను అందజేయడం జరిగింది. నేటి కార్యక్రమంలో సుమారు 1000 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ సుగుణమ్మ, ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ చంద్రకళ,ఎర్రం విజయ్ కుమార్ ప్రసన్న,సిద్ధంశెట్టి శ్రీనివాస్ లావణ్య,డాక్టర్ బాలు రజిని, ఎర్రం వినోద్ శిల్ప ఆలయ సేవ పాల్గొనడం జరిగింది.

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా సంఘటన పర్వ్ కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా సంఘటన పర్వ్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తారా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి బూత్ లో నూతన కమిటీ నీ కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవాలని , 50 సభ్యత్వాలు చేసిన క్రియాశిల సభ్యులు మాత్రమే బూత్ అధ్యక్షులకు అర్హులు అని అన్నారు. బూత్ అధ్యక్షుల ఎన్నిక అనంతరం మాత్రమే మండల అధ్యక్షుల ఎన్నిక నిర్వహించాలని అన్నారు. మండల అధ్యక్షుల ఎన్నిక కావా లంటే ఆ మండలంలో 50 క్రియాశీల సభ్యులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మురళీ ధర్ గౌడ్, రాజులు, రంజిత్ మోహన్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్లు లక్ష్మారెడ్డి, లింగారవు, నాయకులు వేణు, బాలరాజు, భరత్, సురేష్, అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



నీలగిరి వార్తా ప్రతినిధి

మన ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మరియు కాంగ్రెస్ పార్టీ విలేజ్ కమిటీ అధ్యక్షులు సాయ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ మేకల గోపాల్ నాయకులు మన్నె వెంకట్ బోయిని హనుమాన్లు మొన్నే మల్లేశం మైనార్టీ అధ్యక్షులు షకీల్ యూత్ అధ్యక్షులు పల్లె రాజు గుడాల వెంకట్ రాములు ప్రవీణ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గురుకుల రాము దివిటికిష్టయ్య మొన్న యాదగిరి భీమయ్య కేశవులు తదితరులు పాల్గొన్నారు మన ఎమ్మెల్యే మదన్మోహన్ గారికి జీవితాంతం రుణపడి ఉంటామని పంపిణీదారులు తెలియజేశారు జై కాంగ్రెస్ జై మదన్ అన్న జై రేవంత్ రెడ్డి.

ఈ.వీ.ఏం.గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఏం.గోదాం ను పరిశీలిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మం గళవారం స్థానిక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాం ను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్దన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆపద సమయంలో రక్తదానం చేయడం అభినందనీయమనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ట్రెజరీ శాఖ అధికారులు, సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆపద సమయంలో మరొకరికి రక్తం అవసరమని, అలాంటి రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. ఇలాంటి శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా కోశాధికారి కార్యాలయం సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఏం.రాజన్న, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, టీ.ఎన్.జి.ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్.టీ.ఒ. సాయిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ దేవేందర్, డాక్టర్ పి.వి.నరసింహం, ట్రెజరీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

లైంగిక దాడిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

వీరా నారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 10:

మండల కేంద్రమైనహుఘునాధపాలెం లో గల ఓ గ్రామంలో ఒంటరి మహిళపై లైంగిక దాడికి పాల్పడిన నిందితునిపైఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి బి. జ్యోతి , లీగల్ అడ్వైజర్ షేక్ .నజీమా లు డిమాండ్ చేశారు . మంగళవారం సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుని వెంటనే అరెస్టు చేసి, అట్రాసిటీ నమోదు చేయాలని కోరారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు. బాధిత మహిళకు ప్రభుత్వ మే పూర్తిగా ఆదుకోవాలని , కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ సమితి ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సమితి నాయకులు చందు, విజయలక్ష్మి, ఝాన్సీ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగు ప్రోత్సాహానికి చర్యలేంటి

సాంకేతిక నైపుణ్యాభివృద్ధికి కొత్త ప్రణాళికలు చేపట్టారా?

పార్లమెంట్ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 10: పామాయిల్ పంట సాగు ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నిం చారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా.. ఎంపీ మాట్లాడుతూ.. ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న తెలంగాణ ప్రాంతంలో.. ప్రత్యేకంగా ఏమైనా కార్యక్రమాలు నిర్వహిస్తుందా..? అని లిఖిత పూర్వకంగా అడిగారు. దీనికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయం మంత్రి భగీరథ్ చౌదరి సమాధానమిచ్చారు.

పామాయిల్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ పామ్ అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. 2021-22 నుంచి 2025-26 వరకు..మొత్తం రూ.11,040 కోట్ల వ్యయంతో ప్రణాళికను ఆమోదించినట్లు తెలిపారు. సాగు విస్తరణ, ఉత్పత్తి, మార్కెట్ మద్దతు మరియు సాంకేతికత బదిలీ ద్వారా దేశంలో పామాయిల్ సాగును పెంచడానికి ఎన్ఎంఇ-ఓపి కృషి చేస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి ఎంపీ రఘురాం రెడ్డికి వివరించారు. తద్వారా నీటిపారుదల, యాంత్రీకరణకు సహాయం చేస్తున్నట్లు, నూతన సాంకేతికత, రైతు శిక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధిని కూడా ఈ పథకం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ ప్రకారం.. ఆయిల్ ఫామ్ సాగు భూగర్భ జలాల లభ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేయదని తేలిందని తెలిపారు. అరటి, చెరకు వంటి పంటలతో పోలిస్తే దీనికి తక్కువ నీరు అవసరమని కేంద్ర సహాయ మంత్రి చెప్పారు. బిందు సేద్యం మరియు నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలతో పాటు ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌ను %చీవీజుూ-ప్రా% కింద ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణతో సహా అన్ని రాష్ట్రాల్లో సబ్సిడీ ఇస్తున్నామని, నీటి వినియోగానికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు.

ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధిపై ఆంక్షలు ఎత్తివేయాలి

అశ్వరావుపేట మండల తహసిల్దార్‌కు వినతి పత్రం

కొత్తగూడెం నీలగిరి వార్త : షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఐక్య సంఘాల వేదిక ఆధ్వర్యంలో అశ్వరావుపేట మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరరావు ఎస్సీ కులాల ఉద్యమానికి మద్దతు తెలిపి సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఓకే అశ్వరావుపేట చౌరస్తాలో రాజ్యాంగ రచయిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అక్కడి నుండి భారీ ర్యాలీతో తహసిల్దార్ కార్యాలయంకు చేరుకొని సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి (ఎస్సీ హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మద్దతు తెలిపి ముఖ్యమంత్రికి ముఖ్యమంత్రికి లెటర్ రాశారు అదేవిధంగా బీసీ జాతీయ నాయకులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మద్దతు తెలిపారు. వారికి బొమ్మెర శ్రీనివాస్ ఉద్యమం తరఫున ధన్యవాదాలు తెలిపారు పార్టీలు,సంఘాలు మద్దతు తెలియజేయడానికి ముందుకు రావాలని కోరారు

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపకాలో ఎస్సీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఎస్సీ రైతుల సాగు భూములకు పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇచ్చి రైతు బంధు, రైతు రుణం, రైతు బీమా అమలు చేయాలని కోరారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యా రంటీలలో భాగంగా దళితులకు అంబేద్కర్ అభయహస్తం రూ,,12 లక్షల పథకాన్ని వెంటనే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు విడుదల చేసి నిరుద్యోగులకు, నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, కండే మనోహర్ జిల్లా గౌరవ సలహాదారు జుజ్జూరపు శ్రీరామ్మూర్తి,నియోజకవర్గ గౌరవ సలహాదారు ములగిరి, నూనె హనుమంతు రావు. మాజీ ఎంపీటీసీ బొడ్డపాడు రమాదేవి, జయరాజు, తిరిగిదల జేమ్స్, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తగరం రాంబాబు, జక్కుల జగదీష్, మద్దాల దేవి, కలపాల దుర్గారావు, పాండురంగ పాల్గొన్నారు.

సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు: ట్రాఫిక్ ఏసిపిసత్యనారాయణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా గత కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నిబంధనలు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేసిన ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పు చేసిన సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ట్రాఫిక్ పోలీసులు తొలగించిన సైలెన్సర్లను మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేసారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82 వరంగల్ 61 వున్నాయి.

అనంతరం ట్రాఫిక్ ఎసిపి మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనీఖీలు చేపట్టడం. జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసే వారిపై పోలీసులు తీసులు క్రిమినల్ చర్యలు తీసుకోబడటంతో పాటు అట్టి వాహనదారులకు ఆర్టీఐ గారి ద్వారా 03 నెలలు లైసెన్సు రద్దు చేయడం మరియు అట్టి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది ..ఈ కార్యక్రమములో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్.ఐలు క్రాంతికుమార్, రామారావుతో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులతో అసంపూర్తిగా నిర్మాణం పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి..

పోలాస నరేందర్ మాజీ సర్పంచ్ వేములవాడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి వేములవాడ పట్టణ పరిధిలో గత ప్రభుత్వ హయాములో పలు అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యి అనువారి కారణాల వలన మధ్యలో ఆగి అసంపూర్తిగా నిర్మాణం జరిగియున్న పనులను పూర్తిస్థాయిలో నిర్మాణం జరిపించుటకు కృషి చేయాలని ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులుని కోరుచున్నాము

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం క్రీడాకారుల కొరకు వేములవాడ ఆర్టిసి బస్ డిపో కు ఎదురుగా స్టేడియం నిర్మాణం కొరకు పనులను ప్రారంభించడం జరిగింది అలాగే రాజన్న దైవ దర్శనం కొరకు విచ్చేయు భక్తులను మరియు పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం ములవాగులో రెండవ బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టడం జరిగింది అంతే కాకుండా ఇండ్లు లేని నీరు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని పేదలకు ఇండ్లు ఇచ్చుటకై డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని ఆర్టిసి బస్ డిపో ప్రక్కన నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ప్రజలకు ప్రయోజకరంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో చేపట్టిన నిర్మాణం పనులు అనువారి కారణాల వలన నిర్మాణం పనులు పూర్తి కాలేక అసంపూర్తిగా నిర్మాణం జరిగి ఉండడంతో కనుక అసంపూర్తిగా నిర్మాణం జరిగి ఉన్న స్టేడియం కుమూలవాగులో అసంపూర్తిగా నిర్మాణం జరిగి ఉన్న రెండవ బ్రిడ్జికి మరియు నిరు పెదల కొరకు నిర్మించిన ఇండ్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నందున పూర్తి స్థాయిలో నిర్మాణం జరుగుటకు తగిన కృషి చేయాలని నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించి అట్టి పనులను పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలాగా చేయగలరని గౌరవ ఎమ్మెల్యే ని కోరుచున్నాను.

వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా మరొక ముఖ్య విషయం గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చునది ఏమనగా జగిత్యాల బస్టాండ్ వైపున ఉన్న రాజన్న ఆలయ చెరువు కట్టకు సిమెంట్ ఇటుకలతో గోడను నిర్మించారు గోడకు ఆనుకొని మురికి కాలువ నిర్మించక పోవడం వలన వర్షం నీరు మురికి నీరు రోడ్డుపైనే నిలువడం వలన తార్ రోడ్డు చెడిపోవడమే కాకుండా పాదచారులకు వాహన దారులకు పలు ఇబ్బందులు కలుగు చున్న దృష్ట్యా చెరువు కట్టను ఆనుకొని చెరువుకు రక్షణ గొడగా నిర్మించిన గోడ ప్రక్కన మురికి కాలువ నిర్మాణం చేపట్టుటకు నిధులు మంజూరు చేయించి త్వరగా నిర్మాణం పనులు ప్రారంభం అయ్యేలాగ కృషి చేయగలరని ఎమ్మెల్యేని కోరుచున్నానుఅని తెలిపారు.

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పై ఢిల్లీలో ప్రెస్ మీట్

ఎంపీ రవిచంద్ర, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. తెలంగాణ రాష్ట్రం,ప్రజల ప్రయోజనాలు, న్యాయమైన హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వంతో తమ పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంగళవారం ఆయన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు తమ పార్టీ మొదటి నుంచి కొట్లాడుతూనే ఉందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రధాని నరేంద్ర మోడీని గతంలో పలుమార్లు కలిసి కోరడం, లేఖలు రాయడం జరిగిందన్నారు.అదేవిధంగా వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత లోకసభ సభ్యులుగా ఉన్నప్పుడు సంబంధిత మంత్రులు,అధికారులను కలిసి డిమాండ్ చేయడం,వినతిపత్రాలు అందజేశారని ఆయన వివరించారు.కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం కేసీఆర్ 160ఎకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు,గతంలో హామీనిచ్చిన మేరకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటునకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా సోమవారం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరామని చెప్పారు.కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పే వరకు బీఆర్ఎస్ విశ్రమించదని,పార్లమెంట్ లోపల,బయట పోరాడుతుం దని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.వ్యాగన్ రిపేర్ సెంటర్,వచ్చే కోచ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలలో 60శాతం స్థానికులకే ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభలో అడుగుపెట్టకుండా అరెస్టులు చేయడాన్ని ఎంపీ రవిచంద్ర తీవ్రంగా ఖండించారు మోడీ-అదానీ ఫోటోలతో ఉన్న టీ షర్ట్ ధరించి రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఆయన ప్రస్తావిస్తూ,అదే తమ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అదానీ-రేవంత్ రెడ్డి ఫోటోలున్న టీ షర్ట్స్ వేసుకుని వస్తే గేట్ వద్దనే అడ్డుకుని అరెస్టులు చేయడంలో అర్థమేమిటో ప్రజలు గ్రహించారని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

ప్రపంచ శాంతిని నెలకొల్పుదాం

మానవ హక్కుల పరిరక్షణకు పాటు పడదాం

మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ చైర్ పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 10: దేశవ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనపై ప్రతి ఒక్కరు స్పందించి ఖండించాలని, మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ప్రపంచ శాంతికి నెలకొల్పే విధంగా భాగస్వాములు కావాలని మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి అన్నారు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (యుడిహెచ్ఆర్) దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒక్క భారతదేశమే కాకుండా ప్రపంచ దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్యారిస్ నగరంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఏడు దశాబ్దాల క్రితం డిసెంబర్ 10న సార్వత్రిక మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన తీర్మానం జరిగిందన్నారు. ప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షింపబడాలని ఉద్దేశించిన తీర్మానమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలు పిల్లలపై అనేక ప్రాంతాలలో హత్యలు మానభంగాలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ వంతు కర్తవ్యం గా ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన ను తాము స్పందిస్తున్నామని ఈ మేరకు తాము కృషి చేస్తున్నామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తాను గత మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నానని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర చైర్పర్సన్ పోలిశెట్టి పద్మావతి మాట్లాడుతూ ప్రధానంగా పిల్లలు మానవ హక్కుల ఉల్లంఘనలకు గురవుతున్నారని అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనలను పరిరక్షిస్తూ ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ ఖమ్మం లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహంకు పాలాభిషేకం: నన్నపునేని నరేందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. సచివాలయం లో తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పై కేటీఆర్ పిలుపు మేరకు వరంగల్ తూర్పు లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం కాకతీయుల గడ్డ పై నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి ఘనంగా పాలభిషేకం చేసిన వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.తెలంగాణ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిన్న రేవంత్ ప్రభుత్వం కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అపచారానికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం వరంగల్ తూర్పు లోని ఖిలా వరంగల్ లోని తెలంగాణ తల్లికి తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. మొదటగా తెలంగాణ తల్లికి పూలమాల వేసి అనంతరం కార్యకర్తలతో కలిసి తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసారు. అనంతరం నరేందర్ మాట్లాడుతు కాంగ్రెస్ తల్లి విగ్రహం ను, సీఎం రేవంత్ రెడ్డిని రానున్న రోజుల్లో గాంధీ భవన్ కు పరిమితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను దరిద్రరేఖకు ఇంకా దిగువగా ఉండాలని చూస్తున్నాడు తెలంగాణ ప్రజలు అంటే నీకు ఇంత చిన్న చూపు ఏంటి,తెలంగాణ ఆడబిడ్డల మనోభావాలను కించపరిచే విధంగా నీ పరిపాలన ఉంది తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ఆడబిడ్డలు తిరుగాబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి,కాకతీయ తోరణం ను చార్మినార్ ను మార్చుదాం అని చూడడం కాదు, ప్రజల జీవితలల్లో పరిపాలనలో ఎలా మార్పు తీసుకురావాలో దాని మీద దృష్టి పెట్టండి.అంతే కాకుండా స్థానిక మంత్రి తెలంగాణ ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే వేములవాడ రాజన్న స్వామి వారి కోడెల కోతకు అనుమతి ఇవ్వడం వరంగల్ తూర్పు నియోజకవర్గం తల దించుకునే విధంగా వుంది సీఎం పరిపాలన మంత్రి పరిపాలన మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా ను అధ్వనంగా ఉంది. అంతే కాకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలనా అని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే సమగ్రంగా నిర్వహించాలి: జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత

ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 10 ముదిగొండ మండల పరిధిలోని మేడేపల్లి,కట్టకూరు, ముదిగొండ, మాధాపురం తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే సమగ్రంగా నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత సూచించారు. ఆయా గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సర్వేని వారి వెంట ఉండి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత మాట్లాడుతూ లబ్ధిదారుల పూర్తి సమాచారం సేకరించాలని సర్వే యాప్ పై అవ గాహన కల్పించారు. ఈ సర్వేలో మండల పంచాయితీ అధికారి వాల్మీకి కిషోర్,ఆయా గ్రామ పంచాయితీల సెక్రటరీలు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ రాజ్ న్యూస్ రిపోర్టర్ మట్ట దుర్గ ప్రసాద్ తండ్రి కనకారావు మరణించడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మంగళవారం వెళ్లి కనకారావు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యలకు మనోధైర్యాన్ని కల్పించారు. తక్షణసాయంగా 25000/ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసనిచ్చారు.

15 లక్షల వ్యయంతో శాంతినగర్ కాలనీలో విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు

భద్రాచలం నీలగిరి వార్త : స్థానిక శాంతినగర్ కాలనీ , కూనవరం రోడ్డు ఏరియాలలో ఓల్టేజి సమస్యతో విద్యుత్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు రెండు విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేశారు. మంగళవారం శాంతినగర్ కాలనీలో 10 లక్షల విలువతో, కూనవరం రోడ్డులో 5 లక్షల విలువతో నియంత్రికులు ఏర్పాటు చేసి భద్రాచలం డిఈ జీవన్ కుమార్, ఏడిఈ వేణులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఏఈ రాజారావు సీనియర్ లైనింగ్ ఇన్స్పెక్టర్ జగ్గయ్య , లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ మాన్ త్రినాథ్ రెడ్డి, జేఎల్ఎం జగదీష్, కాలనీవాసులు గాదే తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

సి ఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం నీలగిరి వార్త : సీఎం కప్ 2024 మండల స్థాయి పోటీలను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ప్రారంభించారు. అనంతరం వాలీబాల్, కోకో, కబడ్డీ, ఫుట్బాల్, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు, ఈ పోటీల్లో సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులు ఈ పోటీలలో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎం పరంధామ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంఈఓ, డి ఎల్ పి ఓ భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో , పీడీ లు, పి ఈ టి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి పాల్గొన్నారు.